# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

మూడవ పాఠము

## యేసు క్రీస్తు

THIRD MILLENNIUM MINISTRIES

బైబిల్ విద్య. లోకము కొరకు. ఉచితముగా.

వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి., 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది. వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్న వారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
దైవత్వము ........ 2
దేవుని కుమారుడు ........ 3
ప్రభవు ........ 7
మానవత్వము ........ 10
అనుభవాలు ........ 10
తరము ........ i
శరీరము ........ 13
ఆత్మ ........ 14
పునరుత్థానము ........ 15
పదవి ........ 17
పాత నిబంధన నేపథ్యం ........ 17
యేసులో నెరవేరుట ........ 20
స్వభావం ........ 23
పని ........ 29
అవమానము ........ 29
నరావతారము ........ 30
శ్రమానుభవము ........ 34
హెచ్చింపు ........ 39
పునరుత్థానము ........ 40
ఆరోహణము ........ 42
సింహాసనాసీనుడగుట ........ 43
తీర్పు ........ 45
ముగింపు ........ 46


వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

మూడవ పాఠము

యేసు క్రీస్తు

## ఉపోద్ఘాతము

గత రెండు వేల సంవత్సరాలుగా, నజరేయుడైన యేసును కోట్లాది మంది ఆరాధించారు, అనుసరించారు మరియు ఆయన సువర్తమానమును ప్రచురం చేసారు. చరిత్ర పురుషులలోని ఇతరమైన ఏ వ్యక్తియైనను ఇంత విస్తృతంగా ఇష్టపడబడలేదు లేదా సమాజంపై ఇంత గొప్ప ప్రభావం చూపలేదు. చిత్రకళాకారులు, సంగీత విధ్వాంసులు మరియు గ్రంథకర్తలు ఈయనను వారి కళాకృతులకు ప్రధానాంశంగా చేసుకున్నారు. సకల దేశాలు మరియు సంస్కృతులు ఆయన బోధల ఆధారంగా కట్టబడ్డాయి. ప్రపంచములోని అనేక ప్రదేశాలలో, క్యాలెండర్ సహితం ఆయన పుట్టిన తేదీ నుంచి లెక్కవేయబడింది.

కాని యేసు ఎంత సుప్రసిద్ధమైయున్నాడో అంతగా, ఇంకను తీవ్రమైన నిశిత పరిశీలనకు గురవుతున్న అంశమైయున్నాడు. ప్రతి విధమైన పండితులు ఆయనను గూర్చి లోతైన పరిశోధనలు నిర్వహిస్తున్నారు. నిత్య శంకితులు ఆయనను అపఖ్యాతి పాలుజేస్తున్నారు. మరియు ఆయన అనుచరులు ఊహించుకొనబడు ప్రతి విధానంలో ఆయనను అధ్యయనం చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు యేసు గూర్చి తెలిసికొనడం ముఖ్యమైనదనేది వాస్తవమైయున్నది, ఎందుకనగా ఒకానొక దినాన మనమందరమును "యేసు క్రీస్తు ఎవరు?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పవలసి వస్తుంది. క్రైస్తవులకైతే, ఈ ప్రశ్నకుగల సమాధానం సుపరిచితమే, ఎందుకనగా శతాబ్దాలుగా మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును వల్లిస్తూనే ఉన్నాము.

మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చి అధ్యయనము చేస్తున్న అనుక్రమములో ఇది మూడవ పాఠం, దీనికి "యేసు క్రీస్తు" అనే శీర్షిక పెట్టబడింది. ఈ పాఠంలో, మన సావధానమును యేసు క్రీస్తునందలి, దేవుని కుమారుని యందలి, త్రిత్వములోని రెండవ పురుషమూర్తిలోని నమ్మకమును రూఢిపరచు విశ్వాస విషయిక సూత్రములపై కేంద్రీకరిస్తాము. విశ్వాస విషయిక సూత్రములు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

> ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును నమ్ముచున్నాను.
> ఈయన పరిశుద్ధాత్మ వలన
> కన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను.
> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
> అదృశ్యలోకములోనికి దిగెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచి,
పరలోకమునకెక్కి
సర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున కూర్చుండియున్నాడు,
సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.

**అపొస్తలుల విశ్వాస ప్రమాణము యేసును గూర్చి చెప్పుతున్న విషయాలను క్రోడీకరించడానికి అనేక మార్గములున్నాయి, అయితే దేవశాస్త్ర చరిత్రయందంతటను అందరి దృష్టిని ఆకర్షిస్తూ ప్రధాన విషయాలైయుండిన మూడు ప్రధానాంశములపై మన దృష్టిని కేంద్రీకరిస్తాము. మొదటిది, ఆయన దైవత్వ స్వభావము మరియు, త్రిత్వములోని ఇతర పురుషమూర్తులతో ఆయన కలిగియున్న సంబంధము వంటి విషయాలను చూస్తూ, యేసు క్రీస్తు యొక్క దైవత్వమును గూర్చి మనము చెప్పుకుందాము. రెండవది, ఆయన మానవత్వమును గూర్చి తెలుసుకుందాము, ఆయన దైవత్వ మరియు మానవ స్వభావముల మధ్యగల సంబంధమును గూర్చి చర్చిద్దాము. మరియు మూడవది, ఆయన పనులు, అనగా ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు చేసిన పనులను గూర్చి మాత్రమే కాదు, కాని ఆయన పరలోకమునకు ఆరోహణుడై వెళ్లిన తరువాత పనులను గూర్చి కూడా చెప్పుకుందాము. అపొస్తలుల విశ్వాస ప్రమాణములో యేసు క్రీస్తు యొక్క దేవత్వము, వర్ణింపబడిన విధానముతో మొదలుపెట్టుదాము.**

## దైవత్వము

క్రీస్తు దేవత్వము గూర్చి మనము మాటలాడునప్పుడు లేదా, ఇంకా ఎక్కువ సరిగా అనంటే, క్రీస్తు యొక్క దైవత్వములో ఆయన పూర్తిగా దేవుడైయున్నాడనే వాస్తవమును గూర్చి చెప్పుకొనునప్పుడు, క్రీస్తు ఎవరైయున్నారనే విషయమై క్రొత్త నిబంధన తెలుపుచున్న ప్రధాన స్వాధికార ప్రకటన గూర్చి మనము మాటలాడుకుంటాము. యేసు సంపూర్ణంగా దేవుడు మరియు సంపూర్ణంగా మానవుడైయున్నాడని మనకు చెప్పబడుతుంది. ఈ రెండింటి నుంచి మనము తప్పుకున్న నిమిషంలోనే, మనకిక యేసు ఉండడు. ఆయన దేవత్వమునకు సంబంధించినంత వరకు, సరిగ్గా ఆయనను గూర్చి బైబిలు ప్రకటించుచున్నదే, యేసును గూర్చి మనము వివరించగల ఒకే ఒక మార్గమైయున్నది. ఆయన జీవముగల దేవుని కుమారుడైయున్నాడని మనకు తెలియజెప్పబడుతుంది. ఇది ఆది సంఘము బోధించిన అత్యంత ప్రాథమికమైన వాస్తవమైయున్నది. ఉదాహరణకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అపొస్తలుడైన పౌలు, కొలస్సీ పత్రికలో రచించుచున్న విషయం – వాస్తవంగా ఆయన సకల విషయాలపై గొప్ప శక్తియై యున్నాడనే అభయం మనముందున్నది. సర్వము ఆయనయందు సృజింపబడినవి. సకల శక్తులు ఆయన పాదముల క్రింద ఉన్నవి. ఇది దేవుని విషయంలో మాత్రమే చెప్పుకొనబడుతుంది. దీనిని మనము తొలగించినట్లయితే, మనకిక సువార్త ఉండదు, యేసు ఉండడు, మరియు క్రైస్తవ్యము కూడా ఉండదు.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లర్, జు.

**అపొస్తలుల విశ్వాస ప్రమాణము యేసు దేవత్వమును ఇలా పేర్కొనుచున్నది:**

> ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును నమ్ముచున్నాను.

**"క్రీస్తు," "దేవుని కుమారుడు," మరియు "ప్రభువు" వంటి మాటలు యేసు దేవత్వమును సూచించాలని క్రైస్తవులు ఎల్లప్పుడు తాత్పర్యంగలవారైయున్నారు.**

**మన అధ్యయనము నిమిత్తము, యేసు దేవత్వమును ప్రస్తావించడానికి అపొస్తలుల విశ్వాస ప్రమాణము వాడుచున్న రెండు పదములపై మన దృష్టిని కేంద్రీకరించుదాము. ఒక వైపు, యేసు, దేవుని కుమారుడైయున్నాడనే వాస్తవమును చూద్దాము. మరొక ప్రక్క యేసు, ప్రభువైయున్నాడనగా అర్థమేమిటో మనము తరచి చూద్దాము. యేసునకు లేఖనములు అన్వయిస్తున్న "దేవుని కుమారుడు" అనే పదముల అర్థంతో ఆరంభించుదాము.**

## దేవుని కుమారుడు

**"దేవుని కుమారుడు" అనే పదము విషయంలో మనము గమనించాల్సిన మొదటి విషయమేమనగా, ఏ విధంగాను దైవికముకాని జీవులను గూర్చి చెప్పడానికి లేఖనములు ఈ పదమును తరచుగా ఉపయోగించును. ఉదాహరణకు, యోబు 1:6 మరియు యోబు 2:1 వంటి వాక్యభాగాలలో, దూతలు దేవుని కుమారులుగా ప్రస్తావింపబడుతున్నారు. కొన్ని ఆధునిక బైబిలు భాషాంతరీకరణములలో, దేవుని కుమారులకు బదులుగా "దూతలు" అని చెప్పునట్లు ఈ వచనములు అనువదింపబడినవి. కాని యోబు పుస్తకములోని వాక్యభాగాలలో, హెబ్రీ గ్రంథము వాస్తవానికి "బినెయ్ హాఎలోహిమ్" అని చెబుతుంది, "దేవుని కుమారులు" అనేది దీని అక్షరార్థమైయున్నది. ఇతర వాక్యభాగాలలో ఇటువంటి మాటలే పేర్కొనబడియుండుట మనము చూడగలము.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిర్గమ 4:22, మరియు హోషేయ 1:1 వంటి వాక్యభాగాలలో ఇశ్రాయేలు జనాంగము కూడా దేవుని కుమారుడని పిలువబడుతుంది. 2 సమూ 7:14, మరియు కీర్తనలు 2:7 వంటి వాక్యభాగాలలో, ఇశ్రాయేలీయులనేలిన రాజులు కూడా దేవుని కుమారులుగా ప్రస్తావించబడ్డారు. లూకా 3:38లో ఆదాము, మొదటి మానవుడు, దేవుని కుమారుడని పిలువబడుతున్నాడు.

క్రైస్తవులందరికి తెలిసిన విధంగా, లేఖనములలోని అనేక భాగాలలో, దేవుని నమ్మకమైన విశ్వాసులు ఆయన కుమారులని పిలువబడ్డారు. ఈ వివరమును మనము మత్తయి 5:9, 45; లూకా 20:36, మరియు రోమా 8:14, 19లో చూడగలము. గలతీ 3:26లో పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు:

> యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు (గలతీ 3:26).

కాని "దేవుని కుమారుడు" అనే విశిష్ట నామములోనే మరియు ఆ నామమే, యేసు దైవికమైనవాడని అర్థమీయనట్లయితే, దీనిని గూర్చి సంఘము ఎందుకింత రాద్ధాంతం చేస్తుంది?

యేసును గూర్చి క్రొత్త నిబంధన తెలియజెప్పు విషయాలను మనము చూచినప్పుడు, ఆయన ఒక విశిష్టమైన విధంగా దేవుని కుమారుడైయున్నాడనే విషయం స్పష్టమవుతుంది.

> వాస్తవానికి, యేసు, దేవుని అసాధారణమైన కుమారుడనేది, నొక్కి చెప్పబడుతున్నట్లు మనము క్రొత్త నిబంధనలో చూసే విషయాలలో ఒకటైయున్నది. దేవుడు ఎవరైయున్నాడనే సారములోనే యేసు పాలుపంచుకుంటున్నాడు. యేసు, దేవునిలోని అదే దేవుడైయున్నాడని, ఇదే విషయాన్ని మరొక విధంగా చెప్పుకొనవచ్చు. అయితే మనము సారమునుబట్టి కాదు, కాని సంబంధమునుబట్టి, దత్తతనుబట్టి, దేవుని పిల్లలమైయున్నాము. యేసు, దేవుని నిత్యుడైన కుమారుడైయున్నాడు. ఆయన ఎల్లప్పుడు దేవుని కుమారుడుగానే ఉంటున్నాడు.
>
> — డా. టామ్ స్క్రెయినర్

యేసు యొక్క విశిష్ట కుమారత్వము యోహాను వ్రాసిన సువార్తలో విశేషంగా స్పష్టమైయున్నది. ఉదాహరణకు, 1:1-18లో, యేసు, దేవుని నిత్యమైన వాక్కైయున్నాడని మనకు తెలియజెప్పబడుతుంది, అనగా ఆయన తానే దేవుడైయున్నాడు, మరియు తండ్రి యొక్క అద్వితీయ కుమారుడునై యున్నాడని ఇది అర్థమిస్తుంది ఇదే విషయాన్ని మనము యోహాను 8:18-23లో కూడా చూడవచ్చు, యేసు తండ్రి యొక్క కుమారుడుగా, పైనుండి వచ్చినవాడనియు, ఆయన ఈ లోకసంబంధుడు కాడనియు అచ్చట ఆయన

తెలియజెప్పుతున్నాడు. యోహాను 10:30లో, ఆయన మరియు తండ్రి ఏకమైయున్నారని యేసు పట్టుబట్టి చెప్పిన విషయం మనకు కనబడుతుంది.

బహుశా, యోహాను 5:18లో, ఈ విషయాన్ని యోహాను సువార్తికుడు స్పష్టం చేసాడని బహు విదితంగా తెలియుచున్నది. ఆయన ఇలా వ్రాసాడు:

> దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, యేసు తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను (యోహాను 5:18).

ఆయన తానే దేవుని కుమారుడని యేసు పలికినప్పుడు, ఆయన తండ్రియైన దేవునితో సమానుడైయుండెననియు ఆయన భావించిన విషయాన్ని ఈ వాక్యభాగం స్పష్టం చేస్తుంది. ఈ హేతువునుబట్టి, యేసు, దేవుని కుమారుడైయున్నాడని బైబిలు బోధిస్తుందంటే, ఆయన విశిష్టమైనవాడై మరియు దైవికమైనవాడై యున్నాడని క్రైస్తవులు యుక్తముగా గ్రహించారు.

యేసు యొక్క దైవ కుమారత్వము క్రొత్త నిబంధనలోని ఇతర వాక్య భాగాలలో కూడా పేర్కొనబడింది. ఉదాహరణకు, రోమా 1:3, 4లో మరియు రోమా 8:3-4లో, యేసు, నరరూపమెత్తక మునుపే దేవుని దైవికమైన కుమారుడైయుండెనని పౌలు బోధిస్తున్నాడు. హెబ్రీ 1:1-3లో, దేవుని కుమారునిగా, యేసు ఈ విశాల విశ్వాన్ని సృష్టించాడనియు, సరిగ్గా తండ్రి తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడనియు చెప్పబడుతుంది. మనము పేర్కొన్న ఈ వాక్యభాగాలలో మరియు ఇతరమైన అనేక వాక్యభాగాలలో, యేసు, దేవుని కుమారునిగా, ఆయన కలిగియున్న నిత్యమైన, దైవికమైన స్వభావమును సూచించు ఒక ప్రత్యేకమైన విధానంలో గుర్తింపబడుతున్నాడు.

యేసు, దేవుని యొక్క దైవికమైన మరియు నిత్యుడైన కుమారుడై యున్నాడనుటపై గల ఈ ఉద్ఘాటింపు త్రిత్వ సిద్ధాంతములో ప్రతిబింబిస్తుంది, అది ఇలా సెలవిస్తుంది:

> దేవుడు ముగ్గురు పురుషమూర్తులైయున్నారు, కాని సారములో ఒక్కడే.

యేసు, కుమారుడైన దేవుడైయున్నాడని, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులలో ఒకడని, క్రొత్త నిబంధన బోధిస్తుంది. కాని ఆయనకు తండ్రితోను మరియు పరిశుద్ధాత్మతోను గల సంబంధమేమిటి?

మనము ఇదివరకటి పాఠములలో చర్చించిన విధంగా, త్రిత్వము విషయంలో సత్తాశాస్త్ర త్రిత్వ దృక్పథం దాని దృష్టినంతా దేవుని ఉనికి మరియు అస్థిత్వముపై కేంద్రీకరిస్తుంది. దేవుని కుమారునిగా, తండ్రి మరియు పరిశుద్ధాత్మకు గల శక్తి మరియు మహిమ విషయంలో క్రీస్తు వారితోపాటు సమానుడైయున్నాడు. దేవుని యొక్క ముగ్గురు పురుషమూర్తులు – కుమారునితో కూడా – అపారమైనవారు, నిత్యమైనవారు మరియు మారనివారైయున్నారు. ప్రతి ఒక్కరు ఆవశ్యకమైన అవే దైవికమైన గుణగణములైన జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయాము, మంచితనము మరియు సత్యము కలిగియున్నారు.

దీనికి తారతమ్యముగా, త్రిత్వము విషయంలో మిత వ్యయ సంవిధాన త్రిత్వ దృక్పథం దేవుని పురుషమూర్తులు ఒకరితో నొకరు పరస్పరం ఎలా ప్రభావం చూపుకొనుచుందురో వర్ణిస్తుంది. ఈ దృక్పథం ప్రకారం, ప్రతి ఒక్కరు వేర్వేరు బాధ్యతలు, వేర్వేరు అధికార స్థాయిలు, వేర్వేరు నియమిత పాత్రలు కలిగియున్నారు. ఉదాహరణకు, క్రీస్తు ఎల్లప్పుడు తండ్రి యొక్క కుమారునిగా, తండ్రి అధికారమునకు లోబడుచున్నవానిగా ఉండెను. ఆయన తన తండ్రికి లోబడుచున్నాడని వర్ణిస్తూ, యేసు ఏమని సెలవిచ్చాడో యోహాను 6:38లో గమనించండి:

> నా యిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని (యోహాను 6:38).

యేసు చేసిన ఇదే విధమైన స్వాధికార ప్రకటనను మనము యోహాను 8:28-29లోని ఈ మాటలలో చూడవచ్చు:

> యేసు . . . నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు. నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను (యోహాను 8:28-29).

క్రొత్త నిబంధనయందంతటను కుమారుడు తండ్రి అధికారమునకు లోబడుతున్నాడు. వారి మధ్య ఘర్షణ లేదు, ఎందుకనగా కుమారుడు మరియు తండ్రి ఎల్లప్పుడు ఏకీభవిస్తారు. అయితే పై అధికారము తండ్రిదే.

అదే విధంగా, త్రిత్వము ప్రణాళిక లోపలే, కుమారునికి పరిశుద్ధాత్మపై అధికారము కలదు. ఉదాహరణకు, యేసు పలికిన మాటలు యోహాను 15:26లో ఇలా ఉన్నాయి:

> తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త . . . వచ్చినప్పుడు, ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును (యోహాను 15:26).

రోమా 8:9 మరియు 1 పేతురు 1:11 వంటి ఇతర వాక్యభాగాలలో, పరిశుద్ధాత్మ వాస్తవంగా క్రీస్తు ఆత్మ అని పిలువబడుతున్నాడు, పరిశుద్ధాత్మను క్రీస్తు పంపించాడని మరొక పర్యాయం ఇది సూచిస్తుంది.

కుమారుడు త్రిత్వములో రెండవ పురుషమూర్తియనే గుర్తింపులో ఈ సంబంధములు క్రోడీకరించబడినవి. సత్తాశాస్త్ర త్రిత్వములో ఆయన రెండవ పురుషమూర్తియైయున్నాడు ఎందుకనగా ఆయన మొదటి పురుషమూర్తి చేత, అనగా తండ్రి చేత, ఉత్పాదింపబడినాడు, మరియు ఆయన మూడవ వ్యక్తిగా, అనగా పరిశుద్ధాత్మను ఊదుతున్నాడు. మరియు మిత వ్యయ సంవిధాన త్రిత్వములో ఆయన రెండవ

పురుషమూర్తియై యున్నాడు ఎందుకనగా ఆయన మధ్య శ్రేణిలో ఉన్నాడు. ఆయన తండ్రికి లోబడును, కాని పరిశుద్ధాత్మపై అధికారము గలవాడైయున్నాడు.

ఆది సంఘములో, యేసు క్రీస్తు సంపూర్ణంగా దేవుడైయున్నాడనే ఒప్పుకోలు క్రైస్తవ విశ్వాసములోని కీలకమైన కోణమైయుండినది. బాప్తిస్మము సమయంలో అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఒప్పుకొనినవారు, ఒకని అంతరంగములో పరిశుద్ధాత్మ చేయు కార్యములకు సంబంధించినంత వరకు, దేవశాస్త్రములోని సూక్ష్మమైన విషయాలన్నిటిని ధృవీకరించుకొనవలసిన అవసరత లేకుండింది. కాని వారు క్రీస్తు యొక్క దేవత్వమును ఎటువంటి సంకోచమైనను లేకుండా ప్రచురము చేయాలని కోరబడిరి. నేడు సహితం, యేసు నిజముగాను మరియు సంపూర్ణముగాను దేవుడైయున్నాడని ధృవీకరించుకొనడం లేఖనానుసారమైన క్రైస్తవ్యమునకు ప్రమాణ చిహ్నమైయున్నది.

"దేవుని కుమారుడు" అనే పదము యొక్క ప్రాముఖ్యతను చూచిన మీదట, "ప్రభువు" అనే నామము యేసు యొక్క దైవత్వమును ఎలా సూచిస్తున్నదో చూద్దాము.

## ప్రభవు

క్రొత్త నిబంధన యేసును ప్రభువని పిలుచునప్పుడు, కురియోస్ అనే గ్రీకు పదమును అది అనువదిస్తుంది. కురియోస్ అనేది చాలా సామాన్యమైన పదమైయుండినది, "ఏలువాడు" లేదా "యజమానుడు" అనే అర్థమిస్తుంది, మరియు అది మరొకరిని మర్యాదపూర్వకంగా "అయ్యా" – ఆంగ్ల పదము "సర్" – అని సంబోధించుటకు కూడా ప్రయోగింపబడింది. అందుచేత, మత్తయి 10:24, లూకా 12:36-47, ఎఫెసీ 6:5-9 మరియు యింకా ఇతరమైన అనేక చోట్లలో వలె, కురియోస్ అనే పదం కేవలము మానవులైన వారి విషయంలో తరచుగా వర్తింపజేయబడింది.

ఇదే సమయంలో, మత్తయి 11:25, లూకా 1:16, అపొ 2:39, మరియు ఇతరమైన అనేక చోట్లలో వలె, క్రొత్త నిబంధన కురియోస్ అనే పదమును దేవునికి ఒక నామముగా కూడా ప్రయోగిస్తుంది. ఆ యా అర్థాలు ఇన్ని చూచిన తరువాత, క్రొత్త నిబంధనలోని కురియోస్ అనే పద ప్రయోగము, యేసు దైవికమైనవాడై యున్నాడని సూచిస్తుందని ఎందుకు అనుకోకూడదు? అది కేవలం ఆయన భూలోక అధికారం మరియు గౌరవమును సూచిస్తుంది అని మనం ఎందుకు అనుకోకూడదు?

> కురియోస్ అనే పదము క్రైస్తవ్యములో వాడబడుటకు పాత నిబంధన ఆయువుపట్టుగా ఉన్నది. పాత నిబంధనలోని లేఖనములు హెబ్రీ భాషలో వ్రాయబడినవి. అట్లయినను, క్రీస్తు పుట్టుటకు రెండు మూడు శతాబ్దముల క్రితం ఈ హెబ్రీ గ్రంథ పాఠం గ్రీకు భాషలోనికి అనువదింపబడింది. ఈ అనువాదమే సెప్టుజెంట్ అని పిలువబడుతుంది. యూదు పండితులు పాత నిబంధనను గ్రీకు భాషలోనికి అనువదించినప్పుడు, దేవుడు తనను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> తాను తన ప్రజలకు ప్రత్యక్షపరచుకొనిన పవిత్రమైన అను నామమును అనువదించడానికి కురియోస్ అనే పదమును వారు 6,700 సార్లు ప్రయోగించారు: యాహ్వే క్రొత్త నిబంధన యేసును కురియోస్ అని ప్రకటిస్తున్న విషయాన్ని గ్రహించడానికి ఈ నేపథ్యం నిరపేక్షంగా కీలకమైనదైయున్నది. కురియోస్ అనే పదము దానంతట అదే యేసు దైవికమైనవాడైయున్నాడను ధ్వనింపు నివ్వకపోయినప్పటికిని, దాని పాత నిబంధన నేపథ్యంలో ఈ పద ప్రయోగం, యేసు యొక్క దైవత్వమును అనేక గ్రంథభాగాలలో స్పష్టంగా ధ్వనిస్తుంది.
>
> — డా. కీత్ జాన్సస్

> దేవుని మహిమార్థమై, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగుననియు, ప్రతివాని నాలుకయు యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొనుననియు చెప్పుతున్నది, విపరీతమైన విస్మయమును కలుగజేయు క్రొత్త నిబంధనలోని ఒక వాక్యభాగమైయున్నది [ఫిలిప్పీ 2]. వాస్తవంగా, పౌలు, ఆ క్షణంలో యెషయా గ్రంథంలో నుంచి ఉల్లేఖించుచుండెను, అచ్చట అది, యాహ్వే ప్రభువైయున్నాడని ప్రతి ఒక్కరు ఒప్పుకొందురనే ఒక స్తుతి గానమైయుండినది. పౌలు బుద్ధిపూర్వకంగా ఈ పాత నిబంధన వాక్యభాగాన్ని తీసికొని యాహ్వేకు బదులుగా, యేసు క్రీస్తు ప్రభువైయున్నాడని చెప్పుతున్నాడు. ఆ క్షణంలో యేసు క్రీస్తు కేవలం ఒక యజమానుడు కాదు, కాని ప్రభువుతో, ఇశ్రాయేలు దేవునితో కూడా గుర్తింపబడవలసినవాడైయున్నాడని క్రొత్త నిబంధన చెప్పుచున్న విషయం పూర్తిగా స్పష్టమైయున్నది.
>
> — డా. పీటర్ వాల్కర్

రోమా 10:9, 13లో పౌలు ఏమని వ్రాస్తున్నాడో ఒకసారి చూడండి:

> "యేసు ప్రభువని" నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు . . . "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:9, 13).

ఈ వాక్యభాగంలోని 13వ వచనములో, యేసు నామమున ప్రార్థన చేయు ప్రతి ఒక్కడు రక్షింపబడునని రుజువుపరచునట్లు పౌలు యోవేలు 2:32ను ఉల్లేఖిస్తున్నాడు. కాని యోవేలు పుస్తకంలో నుంచి తీసికొనబడిన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వచనంలో, హెబ్రీ బాషలో వ్రాయబడిన పాత నిబంధనలో చూచినట్లయితే, ప్రభువు నామము యాహ్వే అని ఉంటుంది, ఇది దేవుని సొంత నామము. సామాన్యంగా చూస్తే, యేసు ప్రభువని పౌలు చెప్పినప్పుడు, యేసు యాహ్వే, అనగా ప్రభువు మరియు పాత నిబంధన దేవుడునైయున్నాడని భావించినట్లు అర్థమవుతుంది.

మత్తయి 3వ అధ్యాయం, మార్కు 1వ అధ్యాయం, లూకా 3వ అధ్యాయం మరియు యోహాను 1వ అధ్యాయం, పాత నిబంధనలోని దేవునితో యేసును సమానునిగా చేయు క్రొత్త నిబంధనలోని ఇతర వాక్యభాగాలైయున్నవి, ఈ వాక్యభాగాలలో యేసు, యెషయా గ్రంథం 40వ అధ్యాయంలోని ప్రభువైయున్నాడు, మరియు బాప్తిస్మమిచ్చు యోహాను సిద్ధపరచినది ఈ ప్రభువు మార్గమునే. ఇదే విధమైన చైతన్యాన్ని మనము హెబ్రీ 1:10లో చూడగలము, ఈ వాక్యములో ప్రభువైన యేసు, కీర్తనలు 102:24, 25లో ఈ లోకమును సృష్టించినవాడని చెప్పబడుతున్న దేవుడైయున్నాడు. ఈ విధంగా ఎన్నైనా చెప్పుకోవచ్చు.

అలాగని, క్రొత్త నిబంధనలోని ప్రజలు యేసును "ప్రభువు" అని పిలిచిన ప్రతిసారి, వారు ఆయన దైవత్వమును గుర్తించారని చెప్పడం కాదిది. కొన్ని పర్యాయాలు వారు ఆయన యెడల వారి మానవ మర్యాదను ప్రదర్శించాలని మాత్రమే ఉద్దేశించారు. కాని సంఘము మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణం ప్రకారం ఒప్పుకొనుచున్నట్టుగా, యేసు, ప్రభువైయున్నాడని విధ్యుక్తముగా ఒప్పుకొనునప్పుడు, యేసు క్రీస్తు దేవుడైయున్నాడు, మరియు దేవుడుగా ఆయన త్రిత్వములో తండ్రి మరియు పరిశుద్ధాత్మ కలిగియున్న దైవికమైన అవే విశేష లక్షణములుగల సంపూర్ణ సభ్యుడైయున్నాడనే లేఖనానుసారమైన బోధను మనము రూఢిపరచుచున్నాము.

క్రీస్తు యొక్క దైవత్వము క్రైస్తవ జీవితమునకు అవసరమగు అన్ని విధములైన అంతర్భావములను కలిగియున్నది. ఉదాహరణకు, మనము చేయుచుండు ప్రార్థనలలోను, పాడుచుండు పాటలలోను యేసును దేవునిగా అంగీకరించాలి మరియు ఆరాధించాలనేది దాని అర్థమైయున్నది. అనగా, మనము తండ్రి మరియు పరిశుద్ధాత్మకు చేయుచున్నట్టు, ఆయనకు ప్రార్థించవలెనని దాని అర్థం. అనగా, దేవుడు తానే మనలను పాపము నుంచి విమోచించాడనే విషయాన్ని ఎరిగినవారమై, మన రక్షణ గూర్చిన సకల ఆదరణగలవారమై యుండవచ్చునని అర్థము. క్రైస్తవ జీవితములోని ఇవి మరియు ఇంకా అనేకమైన ఇతర ఆచరణాత్మకమైన విషయాలు, యేసు దైవికమైనవాడైయున్నాడనే నమ్మకంపై ఆధారపడియున్నవి.

యేసు యొక్క దేవత్వమును గూర్చిన ఇట్టి అవగాహనతో, అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో ఆయన మానవత్వము వివరింపబడిన విధానాన్ని ఇప్పుడు చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మానవత్వము

గత రెండు శతాబ్దముల కాలంలో, అనేకమంది దేవశాస్త్ర పండితులు, యేసు మానవుడైయుండెననే విషయాన్ని నిస్సంకోచంగా అంగీకరించారు, కానీ వారు ఆయన దేవత్వమును ప్రశ్నించారు. సంఘము నెలకొల్పబడుచుండిన ఆది శతాబ్దముల కాలంలో, ప్రజలు యేసు యొక్క మానవత్వమును ప్రశ్నించడమనేది కనీసం సర్వసామాన్యమైన సంగతైయుండినది. ఆ దినాలలోని పలుకుబడిగల తత్త్వశాస్త్రములు, దేవుడనేవాడు మానవుని రూపంలో మారువేషం ధరించవచ్చుననే విషయాన్ని ప్రజలు అంగీకరించడానికి సులభం చేసాయి. కాని, దేవుడనేవాడు వాస్తవంగా ఒక మానవుడు కాగలడనే అభిప్రాయాన్ని అంగీకరించడమనేది వారికి చాలా కష్టమైయుండినది. మానవులు శారీరకమైన, భావోద్రకములుగల ప్రాణులైయుండిరి. వారి అంచనా మేరకు, అల్పమైన, సృజింపబడిన ప్రాణుల సంబంధమైన, మానవ స్వభావం ధరించడం ద్వారా, తన సొంత మహిమ మరియు గౌరవమును అల్పమైనవిగా చేసికొనుటకు దేవుడు రాజీపడడు. విచారకరంగా, కుమారుడైన దేవుడు సంపూర్ణ మానవత్వములో, సంబంధిత సకల బలహీనతలతో, పరిమితులతో, మరియు దౌర్బల్యములతో ఈ లోకానికి వచ్చాడని నమ్మడానికి ఆధునిక క్రైస్తవులలో అనేకులు సహితం కష్టపడుతున్నారు.

యేసు సంపూర్ణంగా మానవుడైయుండెనని నిరూపించడానికి, మనము ఆయన మానవత్వమునకు సంబంధించినవి ప్రధానమైన మూడు లక్షణములను చెప్పుకుందాము. మొదటిది, మానవునిగా ఆయన అనుభవించిన అనుభవాలు. రెండవది, మానవునిగా ఆయన చేపట్టిన హోదా. మూడవది, ఆయన యొక్క మానవ స్వభావము మరియు దీనికిని ఆయన యొక్క దైవికమైన స్వభావమునకును గల సంబంధమును గూర్చి చెప్పుకుందాము. అపొస్తలుల విశ్వాస ప్రమాణములో జాబితాగా ఇవ్వబడినట్టు, ఆయన మానవునిగా అనుభవించిన అనుభవాలతో ప్రారంభిద్దాము.

## అనుభవాలు

ఇటువంటి అనుభవాలను మానవులు మాత్రమే అనుభవిస్తారు గనుక యేసు నిజముగా మానవుడైయుండెనని ఆయన మానువునిగా అనుభవించిన అనేక అనుభవాలు రుజువుచేస్తున్నాయి. అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని నిశ్చయాత్మకములైన విషయాలను గమనించండి:

> ఈయన పరిశుద్ధాత్మ వలనకన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను.
> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అదృశ్యలోకములోనికి దిగెను.
> మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచెను.

ఈ అనుభవాలు యేసు యొక్క మానవత్వమును గూర్చి కనీసం నాలుగు కోణాలను రూఢిపరచుచున్నవి: ఆయన తరము, ఆయన శరీరము, ఆయన ఆత్మ, మరియు ఆయన పునరుత్థానము. ఆయన తరమును గూర్చిన, ఆయన గర్భమున దాల్చబడుట మరియు జన్మించుటతో సహా, చర్చతో మొదలుపెట్టుదాము.

## తరము

యేసు తరమును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఇలా సెలవిస్తుంది:

> ఈయన పరిశుద్ధాత్మ వలనకన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను.

అంగీకరించదగినట్టుగా, యేసు గర్భమున దాల్చబడుట మరియు జన్మించుట గూర్చినవి కొన్ని అసాధారణమైన వివరాలున్నవి. మొదటిది, మానవుడైన తండ్రి కాదు, కాని విశేషంగా ఆయన పరిశుద్ధాత్మ వలన గర్భము దాల్చబడ్డాడు. తన తల్లి యొక్క కన్యాత్వము ఉల్లంఘింపబడని విధానంలో కూడా ఆయన గర్భము దాల్చబడ్డాడు. ఈ పాఠంలో సంబంధిత విషయాలను సవివరంగా చర్చిద్దాము. ప్రస్తుతానికి, గర్భము దాల్చబడుట మరియు జన్మించుట అవశ్యముగా మానవ అనుభవాలై ఉన్నాయని ప్రాథమిక ఆలోచనలపై మన దృష్టిని కేంద్రీకరిద్దాము.

యేసు "గర్భము దాల్చబడెనని" అపొస్తలుల విశ్వాస ప్రమాణము సెలవిస్తున్నదంటే, ఆదాము మరియు హవ్వ తదనంతరము సకల మానవులు మొదలుపెట్టిన అదే విధానంలో యేసు కూడా మొదలుపెట్టాడనే విషయం దానిలో ఇమిడియున్నదని అర్థమవుతుంది: తల్లి గర్భములోని చిన్న శిశువుగా. దేవుడు ప్రతి మానవ శిశువును రూపించు అదే విధంగా, ఆయన యేసును మరియు గర్భములు రూపించాడని మత్తయి 1:18, లూకా 2:5,6, గలతీ 4:4, మరియు హెబ్రీ 10:5 వంటి వాక్యభాగాలు సూచిస్తున్నాయి.

లూకా 1:34-37లో, మరియు గర్భమును గూర్చి మరియకు మరియు గబ్రియేలను దేవదూతకు మధ్య జరిగిన ఈ క్రింది సంభాషణ గ్రంథస్థం చేయబడియున్నది:

> "అందుకు మరియ, "నేను పురుషుని ఎరుగనిదాననే; యిదేలాగు జరుగునని" దూతతో అనగా, దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును . . . దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదని" ఆమెతో చెప్పెను (లూకా 1:34-37).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ విధానంలో బిడ్డ గర్భము దాల్చబడటమనేది ఒక గొప్ప అద్భుతకార్యమై యుండునని మరియ గుర్తించింది. ఆమె పొందినది కూడా సరిగ్గా ఒక అద్భుత కార్యమే.

> యేసు అద్భుతకరముగా గర్భమును దాల్చబడుట అనే విషయం, ఆయన సంపూర్ణ దైవము మరియు సంపూర్ణ మానవుడైయున్నాడని నిశ్చయపరుస్తుంది, కాని ఈ విషయం ఆయనను సంపూర్ణ మానవుడైయుండుట కంటె తక్కువైనవానిగా చేయదు. గర్భమున దాల్చబడుట అద్భుతమనేది నిజమే, బహుశా విమోచనా చరిత్రలో ఎప్పుడైనా గాని తెలిసియున్న అతి గొప్ప అద్భుతకార్యములలో ఒకటైయుంటుంది. అట్లయినను, యేసు గర్భమున దాల్చబడుటను చూచినట్లయితే, ఆయన గర్భావధి, మరియు తల్లి గర్భములో అభివృద్ధిచెందుట, ఇతర మానవ జీవుల వంటిదే అయ్యుండింది. ఆయన తన తల్లి గర్భద్వారము గుండా జన్మించుట, మామూలుగా మనిషి పుట్టుక ప్రక్రియయే. ఆయన తన పోషణ కోసం తన తల్లిపై ఆధారపడుట, చనుబాలు త్రాగడం మరియు ముక్కు కారడం, పిల్లగోచీలు మార్చబడటం, ఇవన్నీ కూడా సామాన్యమైన, మామూలు మానవ అనుభవాలే. ఆయన కేవలం మానవుడైయుండుట కంటే ఎక్కువైనవాడే, కాని సంపూర్ణ మానవుని కంటె తక్కువైనవాడు మాత్రం కాదు.
>
> — డా. రాబర్ట్ జి. లిస్టర్

యేసు నిజముగా మానవుడైయుండడని కొన్ని పర్యాయాలు తర్కింపబడుతుంది, ఎందుకనగా ఆయనకు మానవుడైన తండ్రి లేకుండెను. కాని ఆది మానవులకు సహితం తండ్రులు లేకుండిరి, లేక ఆ మాటకొస్తే తల్లులు లేకుండిరి. ఆది 2వ అధ్యాయం మనకు తెలియజెప్పుతున్నట్టుగా, ఆదాము నేల మంటితో నిర్మింపబడ్డాడు, హవ్వ ఆదాము యొక్క ప్రక్కటెముకలో నుండి సృజింపబడింది. ఈ ఇరువురికి కూడా తల్లిదండ్రులు లేరు. ఈ ఇరువురు కూడా స్త్రీకి జన్మించలేదు. కాని వారు సంపూర్ణంగాను, నిజముగాను మానవులైయుండిరి. అదే విధంగా, యేసు గర్భధారణ అసాధారణ విధానమును మించినదై యుండినప్పటికిని, ఆయన సంపూర్ణంగా మానవుడైయుండెను.

మనము లేఖనముల నుంచి తెలిసికొనుచున్నదానంతటి ప్రకారం, యేసు మరియు గర్భములో ఎదుగుట కూడా పరిపూర్ణంగా ఒక సహజ సంఘటనయై యుండినది, మరియు అది ఆమె ఆయనకు జన్మనిచ్చిన సంఘటనగా పరిణమించింది. పైపెచ్చు, మరియ గర్భము దాల్చిన విషయం తొల్దొలుతఆమెకు తెలియలేదు. కాని ఆ మీదట అది స్పష్టమయ్యిందని మత్తయి 1వ అధ్యాయం, లూకా 2వ అధ్యాయం సూచిస్తున్నాయి. దేవుడు మరియకు ప్రదానము చేయబడిన యోసేపునకు స్వప్నమందు తెలియజెప్పునంత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వరకు, ఆమె విశ్వాసపాత్రమును అతడు ప్రశ్నించునంతటి పరిస్థితి ఏర్పడింది. చివరకు యేసు యథార్థమైన మానవ శిశువుగా జన్మించడం జరిగింది.

> యేసు సంపూర్ణంగాను మరియు సమగ్రముగాను మానవుడైయున్నాడు. క్రీస్తు అద్భుతకరముగా గర్భము దాల్చబడుట ఎవ్విధంగాను ఆయన యొక్క నిజమైన మానవత్వమును తగ్గించదు. మానవత్వము ఏమై యుండవలెనని ఉద్దేశింపబడినదో దానిని యేసు మనకు అద్భుతకరమైన గర్భధారణలో వాస్తవంగా చూపిస్తున్నాడు, ఎందుకనగా మనము పరలోకంలో ఉండనైయున్నట్టు, మనము పాపిష్టి ప్రజలమై యుండకుండా పూర్తిగా మానవులమై యుండగలమనే విషయాన్ని మనము క్రీస్తునందు చూచుచున్నాము.
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

యేసు యొక్క తరమును చూచిన మీదట, ఆయన పూర్తిగా మానవుడై యున్నాడని ఆయన శరీరము ఎలా రూఢిపరుస్తుందో చర్చించుదాము.

## శరీరము

అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెప్పుతున్న ఈ విషయం ప్రస్తుతం మన మనస్సులలో ఉన్నది:

> పొంతు పిలాతు కాలమందు బాధపడి, సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి

ఈ మాటలలో, ఆయన నిజముగా శరీరధారియైన మానవుడై యున్నప్పుడు మాత్రమే అవి సాధ్యమయ్యే కొన్ని అనుభవాలను ఈ విశ్వాస ప్రమాణము యేసునకు ఆరోపిస్తుంది.

మత్తయి 27వ అధ్యాయము, మార్కు 15వ అధ్యాయము, లూకా 23వ అధ్యాయము, మరియు యోహాను 18 మరియు 19వ అధ్యాయంలో నివేదింపబడినట్టుగా, యేసు పట్టబడుట మరియు సిలువవేయబడుటకు సంబంధించిన సంఘటనల ప్రకారం, యేసు పొంతి పిలాతు కాలమందు నానా విధాలైన బాధలననుభవించాడు. కొరడా దెబ్బలు కొట్టబడ్డాడు, ముళ్ల కిరీటం బలవంతంగా ధరింపజేయబడ్డాడు, ఉమ్మివేయబడ్డాడు, అపహసించబడ్డాడు, పలుమార్లు కర్రతో తలపై కొట్టబడ్డాడు, ఆయన సిలువవేయబడిన స్థలం వరకు కొంత దూరం తన సిలువను తానే మోసికొని వెళ్లునట్లు బలవంతపెట్టబడ్డాడు.

ఆయన మానవ భౌతిక శరీరముగల – బాధపడగల, రక్తము కారగల, సైనికుల చేత దూషింపబడగల, మోయలేకుండిన భారం మరియు కొట్టబడుచుండిన దెబ్బల వలన నిస్సత్తువ ఏర్పడిన, చంపబడగల, ఆయన ఆత్మ ఆయనను విడిచి వెళ్ళిపోయిన మీదట సమాధిలో పాతిపెట్టబడగల శరీరము కలిగియుండిన – నిజమైన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మానవుడై యుండెనని యేసు అనుభవించిన శ్రమలు, సిలువవేయబడుట, మరణించుట, మరియు పాతిపెట్టబడుట ప్రదర్శిస్తున్నాయి.

నిజమైన మానవ శరీరం కలిగియుండుట కీలకమైన విషయమై యుండినది, ఎందుకనగా ఒక యథార్థమైన మానవుడు దైవికమైన తీర్పు ప్రకారం మానవాళి పాపముల ప్రాయశ్చిత్తము కొరకు శారీరక శ్రమలనొందవలెనని దేవుని న్యాయం కోరినది. సంబంధిత ఉద్ఘాటనను మనము రోమా 7:4, కొలస్సి 1:21, 22 మరియు హెబ్రీ 10:10లో చూడగలము.

ఒక ఉదాహరణగా హెబ్రీ 2:14-17లో గల మాటలను గమనిద్దాము:

> కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున, ఆ ప్రకారమే మరణము . . .
> కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై . . . (హెబ్రీ 2:14-17).

ఈ వాక్యభాగము మనకు స్పష్టంగా తెలియజేయుచున్నట్టు, మన పాపములకు పరిహారము కలుగజేయుటకు, యేసు రక్తమాంసములుగలవాడై, భౌతిక శరీరముగలవాడై, యుండవలసి వచ్చింది.

యేసు యొక్క తరము, శరీరమును గూర్చిన విషయాలను మన మనస్సులలో ఉంచుకొని, యేసు ఆత్మ ఆయన యొక్క మానవ స్వభావాన్ని పూర్తిచేసిందనే వాస్తవాన్ని ఇప్పుడు చూద్దాము.

## ఆత్మ

మానవులు అమర్త్యమైన ఆత్మకు నివాసముగా నుండు మర్త్యమైన శరీరముగలవారై యున్నారని లేఖనములు క్రమప్రకారంగా చెబుతున్నాయి. ఆత్మలను గూర్చి లేఖనాలలో అనేక విభిన్నమైన పదాలు ప్రయోగింపబడినవి, కాని "జీవాత్మ" మరియు "ఆత్మ" అనేవి అత్యంత సర్వసాధారణమైన పదాలైయున్నవి. హెబ్రీ 4:12 మరియు 1 థెస్స 5:23 ఆధారంగా, "జీవాత్మ" మరియు "ఆత్మ" అనేవి మన అస్తిత్వములో గల వేర్వేరు భాగాలైయున్నాయని కొన్ని సాంప్రదాయాలు చెప్పుచున్నవి. కాని మన అస్తిత్వమంతటి అంతరంగములోని సమస్తమును, అభౌతికమైన కోణాలను సూచించడానికి ఈ రెండింటిలోని ఏదో ఒక పదము ప్రయోగింపబడినవి దాదాపు 200 వచనాలున్నాయి. కాబట్టి, అది "జీవాత్మ"యైనా లేక "ఆత్మ"యైనా, ఈ రెండు పదాలు కూడా మానవునిలో ప్రధానంగా శరీరము మరియు ఆత్మ అనే రెండు భాగాలున్నాయనే మూలాధారమైన వాస్తవికతను సూచిస్తున్నాయని చెప్పుకొనడం మంచిది.

లూకా 23:46లో, యేసు తన సొంత "జీవాత్మ" లేక "ఆత్మ"ను గూర్చి పలుకుతున్న పలుకులు కలవు. ఇదిగో, ఆయన మాటలనే వినండి:

> తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను (లూకా 23:46).

యేసు సిలువ మీద మరణించినప్పుడు, ఆయన దేహము సమాధిలో ఉంచబడనైయుండగా, ఆయన జీవాత్మ లేక ఆత్మ తండ్రియైన దేవుని హస్తాలలో ఉంటుందని ఆయన సూచించాడు.

మన ఉనికి యొక్క ఆత్మసంబంధమైన కోణముగా, మన ఆత్మ మన సచేతనత్వమునకు పీఠమైయున్నది. మన శరీరములు మృతమైనప్పుడు, మన ఆత్మలు మన శరీరములలో నుంచి వేరై, సచేతనత్వ స్థితిలో కొనసాగును. యేసు మరణించినప్పుడు ఆయనకు అదే జరిగింది అని అపొస్తలుల విశ్వాస ప్రమాణము వివరిస్తుంది. ప్రత్యేకంగా, అది చెబుతుంది:

> ఆయన అదృశ్యలోకములోనికి దిగెను.

యేసు మరణించినప్పుడు, ఆయన యొక్క చైతన్యవంతమైన, వివేచనాత్మకమైన ఆత్మ ఆయన శరీరములో నుంచి వేరయ్యిందని ఈ విశ్వాస ప్రమాణము చెబుతుంది. ఆయన దేహము సమాధిలో ఉంటుండగా, ఆయన ఆత్మ అదృశ్య లోకములోనికి దిగెను. ఈ మాటల లోతైన అర్థాన్ని అటుతరువాత ఈ పాఠంలో మనము పరిశీలనగా పరిశీలిస్తాము. కాని ప్రస్తుతానికి, యేసు అదృశ్య లోకములోనికి దిగిన విషయాన్ని పేర్కొనడం ద్వారా, యేసు వాస్తవమైన మానవ ఆత్మ కలిగియుండెననే విషయాన్ని అపొస్తలుల విశ్వాస ప్రమాణము ధృవీకరించుచున్నదని మాత్రమే సూచించాలని ఆశిస్తున్నాము.

చివరిగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము యేసు తరము, ఆయన శరీరము, మరియు ఆయన ఆత్మను గూర్చి చేయుచున్న ప్రస్తావనల ద్వారా, యేసు యొక్క మానవత్వమును ధృవీకరించుటతోపాటు, అది ఆయన పునరుత్థానమును గూర్చి అనగా, ఆయన ఆత్మ ఆయన శరీరముతో ఐక్యమగుటను గూర్చి కూడా చెప్పుచున్నది.

## పునరుత్థానము

యేసు నిజమైన మానవుడై యుండెనని పునరుత్థానము రుజువు చేస్తుంది ఎందుకనగా ఆయన సంపూర్తియైన, మహిమపరచబడిన మానవ అస్తిత్వము, ఆయన నిజమైన మానవ శరీరము ఆయన నిజమైన మానవ ఆత్మతో మళ్ళీ కలిసిపోయినదై యుండినదని అది పునరుద్ఘాటిస్తుంది. ఆయన మానవ ఆత్మ పరిపూర్ణపరచబడిన ఆయన మానవ శరీరములోనికి ప్రవేశపెట్టబడినప్పుడు ఆయన శరీరము పునరుత్థానమైయ్యింది. అవును, కొన్ని విధాలుగా పునరుత్థానమైన ఆయన శరీరము భిన్నమైనదైయుండినది ఎందుకనగా అది మహిమపరచబడింది మరియు ఇక మీదట అది మర్త్యమైనది కానిదై యుండినది. కాని ఈ విషయం దానిని తక్కువ భౌతికమైనదానిగా లేక తక్కువ మానవీయమైనదానిగా చేయలేదు. పైపెచ్చు, 1 కొరింథీ 15వ అధ్యాయమందంతట మనము గమనిస్తున్నట్టుగా, పునరుత్థానమైన యేసు శరీరము విశ్వాసులందరి శారీరక పునరుత్థానముల ప్రథమ ఫలమైయున్నది. అందుచేత, మన సొంత శరీరములు భవిష్యత్తులో ఎలా ఉంటాయో, అది మన ఎదుట ప్రదర్శించుచున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

1 కొరింథీ 15:20-23లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడియున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రదికింపబడుదురు (1 కొరింథీ 15:20-23).

ఆదాము, సృష్టింపబడిన తొలి మానవుడైయున్నట్టుగా యేసు, మహిమపరచబడిన శరీరముతో పునరుత్థానుడైన మొదటి మానవుడైయుండెను. ఆయనకు ముందుండిన ఇతరులు సజీవులుగా చేయబడ్డారు, కొందరిని యేసు తానే స్వయంగా లేపాడు. హనోకు మరియు ఏలీయా మరణించకుండా, శరీరముతోనే పరలోకమునకు కొనిపోబడిరి. కాని వీరిలో ఏ ఒక్కరైనను మహిమపరచబడిన, అమర్త్యమైన శరీరములను పొందలేదు.

కాని యేసు శరీరము ఇప్పుడు మహిమపరచబడినదైనప్పటికిని – మహా మృతుల పునరుత్థాన సమయములో దేవుడు మన శరీరములను నూతనపరచిన తరువాత మనము సంపూర్ణంగా మానవీయమైనవారమై యుండు విధంగా – అది యింకను సంపూర్ణంగా మానవీయమైనదై యున్నది.

> ఆయన పసి బాలుడైయుండెను. తన శైశవ దశలో బొత్తిగా తన తల్లిపైనే ఆధారపడెను. ఆయన జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును మరియు మానవుల దయయందును వర్ధిల్లెనని లూకా చెబుతున్నాడు. మనము ఆకలిగొనుచున్నట్టుగానే ఆయన కూడా ఆకలిగొన్నాడని, మనము దప్పిగొనుచున్నట్టుగానే ఆయన కూడా దప్పిగొన్నాడని, మరియు మానవులు మరణిస్తున్నట్టుగానే కలువరి గిరిపై సిలువ మీద ఆయన కూడా మరణమును అనుభవించాడని మనకు తెలియజెప్పబడుతుంది. సరికదా, ఇది దీనిని మించినదైయున్నది. ఆయన సంపూర్ణంగా మానవుడైయుండుట మాత్రమే కాదు, ఆయన సంపూర్ణంగా దేవుడైయుండెను, కాని యేసు ప్రామాణికమైన మానవత్వం మాత్రమే కాదు; ఆయన పరిపూర్ణము చేయబడిన మానవత్వమై యున్నాడనేది వాస్తవిక విషయమైయున్నది.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లర్, జూ.

మనము యేసు మానవత్వమును ఆయన అనుభవముల ద్వారా తెలుసుకున్నాము, ఇప్పుడు మన సావధానమును అపొస్తలుల విశ్వాస ప్రామాణములో పేర్కొనబడినట్టు, మానవునిగా, ఆయన చేపట్టిన పదవిపై – క్రీస్తు పదవిపై – కేంద్రీకరించుదాము.

## పదవి

యేసు యొక్క పదవి అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ఈ మాటల్లో పేర్కొనబడింది:

> యేసు క్రీస్తును నమ్ముచున్నాను.

ఆధునిక క్రైస్తవ్యములో, క్రీస్తు అనే మాట ఆయన సొంత పేరులోని భాగమైయుండుట కంటే, దానికి బదులుగా అది వాస్తవానికి ఆయన చేపట్టిన కార్యము యొక్క శీర్షికయైయున్నదని అనేక మంది విశ్వాసులకు తెలియదు. ఈ విషయములో, "క్రీస్తు" అనే మాట చాలా వరకు "రాజు" లేక "న్యాయాధిపతి" వంటి మాటయైయున్నది.

యేసు మానవునిగా చేపట్టిన పదవిని గూర్చి మనము రెండు భాగాలలో చెప్పుకుందాము. మొదటిది, "క్రీస్తు" అనే పదవిని గూర్చిన పాత నిబంధన నేపథ్యమును మనము అవలోకనము చేద్దాము. రెండవది, ఈ పదవి నెరవేరుట మన ప్రభువు యొక్క మానవత్వమును ఎలా సూచిస్తున్నదోవివరించుదాము. "క్రీస్తు" అనే పదవికి సంబంధించిన పాత నిబంధన నేపథ్యంతో మొదలుపెడదాము.

### పాత నిబంధన నేపథ్యం

క్రీస్తు అనే ఆంగ్ల పదము క్రిస్టోస్ అనే గ్రీకు పదము యొక్క అనువాదమైయున్నది, ఈ పదము "అభిషిక్తుడైనవాడు" అనే అర్థమిచ్చు, మశియాక్ లేక మెస్సీయ అనే పాత నిబంధన హెబ్రీ పదము యొక్క అనువాదమైయున్నది.

పాత నిబంధన కాలములో, "అభిషిక్తుడైనవాడు" అనే పదము ఒక విస్తృతమైన పదమైయుండి, ఆయనను ఒక ప్రత్యేకమైన హోదాలో సేవించాలని దేవుడు నియమించిన ప్రతి ఒక్కరికి అన్వయింపబడింది. ఉదాహరణకు, 1 దిన 16:22 ప్రవక్తలను అభిషేకింపబడినవారిగా గుర్తించుచున్నది. లేవీయ 4:3, 5 మరియు 16 అభిషేకింపబడిన యాజకులను గూర్చి చెబుతుంది. 1 సమూ 26:9, 11 మరియు 16లో, సౌలు ఇశ్రాయేలీయులకు రాజైయుండెను గనుక అతని గూర్చి ప్రస్తావిస్తూ, "యెహోవా చేత అభిషేకము నొందినవాడని" దావీదు పేర్కొంటున్నాడు.

లేవీయ 21:10-12, ప్రధాన యాజకుల అభిషేకమును వర్ణిస్తుంది, గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రధానయాజకుడగుటకై తన సహోదరులలో ఎవరి తలమీద అభిషేకతైలము పోయబడునో, యాజకవస్త్రములు వేసికొనుటకు ఎవరు ప్రతిష్ఠింపబడునో అతడు తన తలకప్పును తీయరాదు; . . . దేవుని అభిషేక తైలము అనెడు కిరీటముగా అతని మీద ఉండును గనుక అతడు పరిశుద్ధమందిరమును విడిచి వెళ్లరాదు . . . (లేవీయ 21:10-12).

**ఇచ్చట మనము గమనించుచున్నట్టుగా, అభిషేకోత్సవము ప్రజలను దేవుని సేవార్థమై ప్రతిష్టించింది.**

**పాత నిబంధనలో 'అభిషేకింపబడినవాడు'' అనే పదము ఇశ్రాయేలు మరియు యూదా దేశములను రాజులుగా పరిపాలించిన దావీదు వంశస్థులకు అన్వయింపబడుట దాని అతి ముఖ్యమైన ప్రయోజనములలో ఒకటైయున్నది. ఈ విషయాన్ని మనము కీర్తనలు 89:38 మరియు 51లోను, కీర్తనలు 132:10 మరియు 17లోను, 2 దిన 6:42లోను చూడవచ్చు. దావీదు జీవితములో, దేవుడు దావీదుతో నిబంధన చేసాడు, దావీదు వంశస్థులలో ఒకని రాజరికము క్రింద కొనసాగునట్లు భూమి మీద నిరంతరము నిలిచియుండు రాజ్యమును స్థాపించునని వాగ్దానము చేసాడు. కీర్తనలు 89:3-4లో దేవుడు దావీదుతో చేసిన నిబంధన ఈ క్రింది మాటలలో క్రోడీకరింపబడింది:**

> నేను ఏర్పరచుకొనినవానితో నిబంధన చేసియున్నాను,''నిత్యము నీ సంతానమును స్థిరపరచెదను, తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని'' చెప్పి, నా సేవకుడైన దావీదుతో ప్రమాణము చేసియున్నాను (కీర్తనలు 89:3-4).

**దేవుడు వారికి వాగ్దానం చేసియున్నట్లయితే, చివరకు దావీదు కుమారులు తమ సింహాసనాధికారమును ఎందుకు కోల్పోయారో అని ఆశ్చర్యపోవుట సహజమే. ఈ నిబంధనలో దేవుడు వారికి వాగ్దానం చేసిన దీవెనలు, దేవుని యెడల తమ విధేయతను దావీదు వంశస్థులలో ప్రదర్శించు ప్రతి ఒక్కరివవుతాయని షరతుతో కూడినవై యుండినవనేది దీనికి సమాధానమైయున్నది. 2 దిన 6:16, కీర్తనలు 89:30-32, మరియు కీర్తనలు 132:11-12లో ఈ షరతు సువిదితంగా పేర్కొనబడియున్నది. కాబట్టి, దావీదు వంశస్థులు దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసినప్పుడు, వారు తమ సింహాసనములను కోల్పోయారు.**

**ఉదాహరణకు, క్రీ.పూ. 922లో దావీదు యొక్క మనుమడైన రెహబాము ఏలుబడిలో, దావీదు యొక్క రాజ వంశ పరంపరలో నుంచి పది గోత్రములు తొలగింపబడి యెరొబామునకు ఇవ్వబడినవి. ఈ వివరాలను మనము 1 రాజులు 11 మరియు 12వ అధ్యాయములో చూడవచ్చు. యెరొబామును అనుసరించిన గోత్రములు ఇశ్రాయేలు రాజ్యమనియు, రెహబామును అనుసరించిన మిగతా గోత్రములు యూదా రాజ్యమనియు పిలువబడినవి.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అటు తరువాత, క్రీ.పూ. 587లో,అతని వంశస్థుడైన యెకొన్యా సింహాసనము నుంచి తొలగింపబడినప్పుడు యూదా రాజ్యము సహితం దావీదు ఇంటివారిలో నుంచి తీసివేయబడి, పూర్తిగా బబులోనీయుల హస్తగతమయ్యింది.

ఇదే సమయంలో, దేవుడు భవిష్యత్తులో ఒక గొప్ప "మెస్సీయను" లేక "అభిషిక్తుడైనవానిని" పంపబోతున్నాడని అనేక మంది ప్రవక్తలు ముందుగా ప్రవచించారు. ఆయన దావీదు వంశములో నుంచి వచ్చినవాడై, ఒక గొప్ప రాజైయుంటాడు, ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యములను పునరుద్ధరించి వాటిని మళ్లీ ఐక్యపరుస్తాడు.

> కాని పాత నిబంధనలో మెస్సీయఅని పిలువబడినవాడు రాజైయుండెను, దావీదు వంశములో నుంచి వచ్చిన రాజైయుండెను. దావీదునకు దేవుడు ఒక నిబంధన చేసాడు, ఆ నిబంధన ప్రకారం, ఒకానొక దినాన దేవుడు ఒక రాజును లేవదీస్తాడు, ఆ రాజు ప్రత్యేకమైన, విశిష్టమైన దేవుని కుమారుని సంబంధం కలిగియుంటాడు, ఆయన కుమారుడుగా దేవునితో గల సంబంధం కలిగియుంటాడని ఆయన వాగ్దానం చేసాడు. దావీదు సింహాసనముపై ఆసీనుడై ఎవరు నిరంతరం పరిపాలిస్తారు, న్యాయము మరియు నీతిని ఎవరు స్థాపిస్తారు. కాబట్టి, నిజముగా, మనము పాత నిబంధనలోని మెస్సీయను గూర్చి ప్రస్తావించుకొనునప్పుడు, మనము ఒక రాజును సూచిస్తున్నాము. ఆ రాజు కడపటి రాజు, దేవుని రక్షణను మరియు విడుదలను ప్రవేశపెట్టు రాజు.
>
> — డా. మార్క్ స్ట్రాస్

దావీదు వంశములో జన్మించి, దేశబహిష్కృతులైనవారిని వాగ్దానము చేయబడిన దేశంలోనికి తిరిగి చేర్చి, దేవుని అతి గొప్ప ఆశీర్వాదములను పునరుద్ధరింపబడిన ఈ దేశం మీదికి తెచ్చువాడైన, నిర్దిష్ట మెస్సీయ లేక "క్రీస్తు"ను గూర్చి అనేక మంది పాత నిబంధన ప్రవక్తలు ప్రవచించారు. ఉదాహరణకు, యిర్మీయా 23:5-8, యిర్మీయా 30:8 మరియు 9 వచనాలు, మరియు యిర్మీయా 33:14-17లో మనము మూడు విధములైన ప్రవచనములను కనుగొనగలము. ఈ ప్రవచనములను మనము యెహె 34:20-31, యెహె 37:21-28లో చూడగలము. వీటిని గూర్చి జెకర్యా 12 మరియు 13వ అధ్యాయములో చదువగలము. ఒక ఉదాహరణగా యిర్మీయా 23:5-6లో వ్రాయబడిన మాటలు ఆలకించండి:

> యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు, "రాబోవు దినములలో నేను దావీదునకు నీతి చిగురును పుట్టించెదను; అతడు రాజై పరిపాలన చేయును, అతడు వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును, భూమి మీద నీతి న్యాయములను

> జరిగించును. అతని దినములలో యూదా రక్షణనొందును, ఇశ్రాయేలు నిర్భయముగా నివసించును, యెహోవా మనకు నీతియని అతనికి పేరు పెట్టుదురు" (యిర్మీయా 23:5-6).

ఇటువంటి ప్రవచనముల ద్వారా, వారు మెస్సీయ కొరకు – దావీదు వంశములో జన్మించి, వారి శ్రమలలోనుంచి వారిని కాపాడి సంరక్షించి, వారికి దేవుని మహిమాన్వితమైన ఆశీర్వాదములను తెచ్చు అభిషిక్తుడైన ఒక రాజు కొరకు వాంఛించవలెనని పాత నిబంధన దేవుని ప్రజలను బహుగా ప్రోత్సహించింది.

మెస్సీయ చేపట్టవలసియుండిన కార్యమును గూర్చి పాత నిబంధన నేపథ్యం తెలియజెప్పుతున్న ఇట్టి అవగాహనను మనస్సులో ఉంచుకొని, యేసులో నెరవేరిన ఈ కార్యము ఆయన మానవత్వమును ఎలా సూచిస్తుందో అన్వేషించడానికి ఇప్పుడు మనము ముందుకు సాగుదాము.

## యేసులో నెరవేరుట

క్రొత్త నిబంధన యేసును క్రీస్తని 500 కంటె ఎక్కువ స్థలాలలో పేర్కొంటుంది. గనుక, క్రైస్తవ దృక్పథం దృష్ట్యా, పాత నిబంధన ఎదురుచూచిన గొప్ప మెస్సీయ ఆయనే అనేది చెప్పనవసరం లేకుండానే తెలిసిపోతుంది. కాని, సకల సందేహాలను తొలగించడానికి, యేసు "మెస్సీయ" అని పిలువబడినవి, యోహాను వ్రాసిన సువార్తలో రెండు వాక్యభాగాలున్నాయి, "మెస్సీయ" అనగా "క్రీస్తు" అని అర్థమని అక్కడ యోహాను వివరిస్తున్నాడు. అవేవనగా, యోహాను 1:41, మరియు యోహాను 4:25, 26. మనము చెప్పుకుంటున్న విషయాన్ని రుజువు చేయడానికి ఈ రెండింటిలో ఒకదానిని చూద్దాము.

సమరయలోని యాకోబు బావి యొద్ద యేసు సమరయ స్త్రీతో చేయుచుండిన సంభాషణలోని మాటలు యోహాను 4:25, 26లో ఈ క్రింది విధంగా ఉన్నాయి:

> ఆ స్త్రీ ఆయనతో, "క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని" చెప్పగా, యేసు "నీతో మాటలాడు చున్న నేనే ఆయనననని" ఆమెతో చెప్పెను (యోహాను 4:25, 26).

పాత నిబంధన చేత ప్రవచింపబడిన మెస్సీయ ఆయనే అని యేసు ఇచ్చట సుస్పష్టంగా అంగీకరిస్తాడు. "మెస్సీయ" అను మాటకు గ్రీకులో క్రిస్టోస్ అనేది సాధారణ పదమైయున్నదనియు, అది ఇచ్చట క్రీస్తు అని అనువదింపబడినదనియు యోహాను వివరించాడు. యేసు, "క్రీస్తు" అని సూచింపబడుటను మనము చూచు ప్రతిసారి, ఆయన పాత నిబంధన చేత ప్రవచింపబడిన మెస్సీయయై యున్నాడని అర్థం చేసికోవాలని ఇది మనకు తెలియజెప్పుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**యేసు మెస్సీయగా లేక "క్రీస్తుగా" వహించిన పాత్ర, ఆయన నిజముగా మానవుడై యున్నాడని ఎలా రుజువుచేస్తుంది? దేవుడు మామూలుగా దైవికమైన తన సొంత మహిమతో ఈ లోకానికి వచ్చి తన ప్రజలను ఎందుకు రక్షించలేదు? లేదా, ఆయన కిష్టమైన జనాంగాన్ని నడిపించడానికి దేవుడు ఒక దూతను ఎందుకు పంపలేదు?**

**నిజమే, కాని పాత నిబంధన ప్రవచనముల ప్రకారం, మెస్సీయ మానవుడైయుండాలి, ఎందుకనగా ఆయన దావీదు కుమారుడైయుండాలి. మనమిదివరకే చూచినట్లు, అతని వంశస్థులలో ఒకడు ఇశ్రాయేలును నిరంతరము ఏలునని నిర్దిష్టంగా పేర్కొంటూ, దేవుడు దావీదుతో ఒక నిబంధన చేసాడు. సహజంగానే, దావీదు వంశస్థులందరును మానవులైయుండిరి.**

> దేవుడు నిబంధన ద్వారా పాపులతో సంబంధాలను నెలకొల్పుతుంటాడు. ఈ పని ఆయన స్వచ్ఛందంగా చేస్తాడు. ఆయన ఇలా చేయాలను నిర్బంధమేదియును లేదు. చొరవ ఆయనదే. తన సొంత కుమారుని మధ్యవర్తిత్వం ద్వారా మనతో నిబంధన చేసికొనడం, అది దేవుని సార్వభౌమ ఎంపికయైయున్నది. దేవుడు ఒకసారి నిబంధన చేసాడంటే, ఆ వాగ్దానములు దీవించుటకైనా లేక శపించుటకైనా, వాటిని నెరవేర్చడానికి ఆయన సహజంగానే కట్టుబడియుంటాడు. అట్టి నిబంధనను ఆయన ఎన్నడును నిరర్థకం చేయడు.
>
> — డా. డెరెక్ డబ్ల్యు. హెచ్. థామస్

> అది ఎంతో ఆశ్చర్యకరమైనదైయున్నదని అగుపిస్తున్నట్టు, తాను సెలవిచ్చిన శాసనమునకు దేవుడు నిజముగా తానే బద్ధుడైయున్నాడు. ఆయన నిబంధన చేయునప్పుడెల్లా, సంబంధిత షరతులను పాటించడానికి బద్ధుడైయుంటాడు. తన నిబంధన ప్రజలైనవారి పట్ల తన నిత్య చిత్తమును నెరవేర్చుకొనుటకు ప్రయోజనపడు సాధనమైయుండునట్లు, ఆయన ఈ విధంగా బద్ధుడైయుండుటకు తానే ఎన్నుకుంటాడు. అయితే నిబంధన ఆయనను నిబద్ధునిగా చేసినప్పటికిని, అది తన సొంత చిత్తస్వాతంత్ర్యమును గూర్చిన ఒక అభివ్యక్తమైయున్నది.
>
> — డా. పాల్ ఛాంగ్, అనువాదము

**దావీదుతో చేయబడిన నిబంధన విషయంలో, తన ప్రజలను రక్షించవలెనని ఆయన ఒక మానవ మెస్సీయను పంపుటకు దేవుడు తనను తానే బద్ధునిగా చేసుకున్నాడు. ఆ మెస్సీయ, యేసే.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దావీదు యొక్క మానవ కుమారుడు మాత్రమే తన ప్రజలకు ప్రాయశ్చిత్త బల్యర్పణయై యుండగలడు, ఇది రెండవ హేతువు. మనమిదివరకే తెలుసుకున్నట్టుగా, మెస్సీయ మానవుడైయుండాల్సి వచ్చిందని హెబ్రీ 2:14-17 సూచిస్తుంది. దీనిని మించి, దావీదు యొక్క మానవ కుమారుని చేత ప్రాయశ్చిత్తము చేయబడాల్సిన అవసరతను యెషయా 53వ అధ్యాయం బలపరుస్తుంది.

ఆయన రెండవ ఆదామై యుండవలసిన ఆవశ్యకత, మెస్సీయ మానవుడై యుండాల్సిన అవసరతకు మూడవ కారణమైయున్నది. అనగా, ఏ విషయంలో ఆదాము విఫలుడయ్యాడో ఆ విషయంలో ఈయన సఫలీకృతుడు కావలసియుండినది.

దేవుడు మానవాళిని సృజించినప్పుడు, మానవ జాతి అంతటికి ఆయన ఆదామును శిరస్సుగా ఏర్పాటుచేసాడు, మానవజాతి లోకమును దేవుని రాజ్యముగా మార్చునట్లు ఆయన దానిని నియమించాడు. అయితే ఆదాము పాపం చేసాడు, మానవ జాతిని పాపములోనికి నెట్టివేసాడు, మనకు నియమింపబడిన పనులను మనము చేయజాలకుండునట్లు మనలను అసమర్థులనుగా చేసాడు. ఈ కథ ఆదికాండము 1-3 అధ్యాయాలలో గ్రంథస్థం చేయబడియున్నది, మరియు దాని ప్రగాఢ ప్రాధాన్యతను రోమా 5:12-19 వివరిస్తుంది. దేవుని రాజ్యమును నిర్మించడానికి పతనమైన మానవ జాతి శతాబ్దముల తరబడి ఎడతెరిపిలేకుండా ఎలా ప్రయత్నించిందో, ఎలా విఫలమయ్యిందో, పాత నిబంధనలోని చరిత్ర పుస్తకములు గ్రంథస్థం చేసాయి.

అట్లయినప్పటికిని, తండ్రి కోరిన విషయాలు మారలేదు; దేవుని రాజ్యమును నిర్మించాల్సిన బాధ్యత యింకను మానవులపైనే ఉండింది. కాబట్టి, ఈ సమస్యను పరిష్కరించడానికి చివరకు తండ్రి తన సొంత కుమారుని పంపించాడు. దేవుని రాజ్యమును మనకు బదులుగా నిర్మించడానికి కుమారుడు వచ్చాడు. కాని ఆయన దానిని మన పక్షముగా నిర్మించడానికి – మన స్థానమును తీసికొనడానికి – ఆయన తానే మానవుడు కావలసి వచ్చింది. ఆయన తన నీతిమంతమైన జీవితము, ప్రాయశ్చిత్తార్థమైన మరణము, అధికారముతో కూడినదైన పునరుత్థానము మరియు పరలోకంలో సింహాసనాసీనుడగుట ద్వారా, ఆదాము మరియు మనమందరము విఫలులమైన విషయంలో యేసు సఫలీకృతుడయ్యాడు. ఆయన మానవులకు రెండవ ఆదామయ్యాడు. మనము విశ్వాసము చేత యేసుతో కూడా ఏకమైనప్పుడు, ఆయన లక్ష్యసిద్ధి మన లక్ష్యసిద్ధియవుతుంది, ఆయన శక్తి మనకు అధికారమిచ్చు బలమవుతుంది. దేవుని రాజ్య నిర్మాణంలో గౌరవపూర్వకమైన, ముఖ్యమైన పాత్ర వహించడానికి మనము పునరుద్ధరింపబడితిమి.

యేసు మానవత్వమును గూర్చి ఇంత వరకు మనము చేసిన చర్చలో, మానవునిగా ఆయన అనుభవించిన ఆ యా అనుభవాలు, మరియు మెస్సీయ లేక "క్రీస్తు" మానవుడుగా చేపట్టిన కార్యమును గూర్చి చెప్పుకున్నాము. ఇప్పుడు, యేసు యొక్క మానవ స్వభావం మరియు దైవికమైన ఆయన స్వభావంతో దానికి గల సంబంధమును గూర్చి మాట్లాడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## స్వభావం

యేసు మానవ స్వభావం కలిగియున్నాడని మనము చెప్పునప్పుడు, మానవుడై యున్నాడనుటకు ఆవశ్యకమైన గుణములు మరియు నడవడిలోని విశిష్ట లక్షణములన్నిటిని – మానవుని భౌతిక శరీరము మరియు హేతుబద్ధమైన మానవ ఆత్మ వంటి విషయాలు – ఆయన కలిగియున్నాడనేది మన అర్థమైయుంటుంది.

సంఘ చరిత్రయందంతటను, క్రీస్తు యొక్క మానవ స్వభావమును గూర్చి దేవశాస్త్ర పోరాటాలు అనేకం చేయబడ్డాయి. ఆయన సకల విధాలా సంపూర్ణ మానవుడైయుండెనా? ఆయనకు నిజమైన రక్తమాంసములుండినవా, లేక కేవలము మానవుడైయున్నట్టుగా అగుపించాడా? ఆయనకు నిజమైన మానవ ఆత్మ ఉండినదా, లేక దైవికమైన ఆయన మూర్తిమంతము ఖాళీగా నున్న ఒక దేహంలో నివసించిందా? ఇటువంటి ప్రశ్నలు సాంకేతికపరమైనవిగాను మర్మసహితమైనవిగాను, మరియు బహుశా అంత ముఖ్యమైనవి కావన్నట్టుగాను అగుపించవచ్చు. కాని క్రీస్తు యొక్క మానవ స్వభావమును గూర్చిన వాదోపవాదాలు అప్పుడప్పుడు సంఘాన్ని చీలికలుగా చీల్చుచుండినంతటి బెదిరింపైయుండినవి. ఇవి అనేక దేవశాస్త్ర మండలులకు చర్చనీయాంశమైన అంశమైయుండినవి, అసంఖ్యాకమైన క్రైస్తవ సిద్ధాంత వ్యతిరేకులైనవారికి అడ్డుబండయై యుండినవి. ఈనాడు సహితం క్రీస్తు యొక్క మానవత్వమును గూర్చిన అసత్య అవగాహనలు సువార్తను బలహీనపరచగలవు. కాబట్టి, యేసు యొక్క మానవ స్వభావమును గూర్చినవి, కనీసం మౌలికమైన కోణాలనైనా గ్రహించడం ప్రతి క్రైస్తవ విశ్వాసికి ముఖ్యమైయున్నది.

యేసు ప్రతి విషయంలోను సంపూర్ణ మానవుడైయున్నాడనే విషయాన్ని: ఆయనకు శరీరముండెను మరియు ఆత్మ కూడా ఉండెను; ఆయన అస్వస్థతకు, గాయము మరియు మరణమునకు గురియైనాడు; మానవులకున్న మామూలు పరిమితులు ఆయనకును ఉండినవి; ఇలా యింకెన్నో . . . – విశ్వాసపాత్రమైన క్రైస్తవ దేవశాస్త్రము నిలకడగా నిర్వహించింది.

కాని యేసును గూర్చి మనము ఈ విధంగా మాటలాడుకొనునప్పుడు, ఇట్టి వర్ణన త్వరగా జటిలమైనదవుతుంది ఎందుకనగా యేసు కొన్ని ముఖ్యమైన రీతులలో మానవులకు భిన్నమైనవాడైయున్నాడు. ఒక ముఖ్య విషయమేమనగా, యేసు పరిపూర్ణుడైన మానవుడైయున్నాడు, కాగా మిగిలిన మనమందరమును లోపములుగలవారమై యున్నాము. ఇది మన ఇరువురి మధ్య గల చెప్పుకోదగిన తారతమ్యములకు తావిస్తుంది. ఉదాహరణకు, ప్రతి మానవుడు పాపం చేసాడు. ఆలోచింపదగిన ఈ అంశాన్ని మనము 1 రాజులు 8:46, కీర్తనలు 130:3, కీర్తనలు 143:2, రోమా 5:12, గలతీ 3:22, ఇంకా ఇతరమైన అనేక వాక్యభాగాలలో చూడనగును. ఉదాహరణకు రోమా 3:10-12లో వ్రాయబడియున్న మాటలు గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా, నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించువాడెవడును లేడు, దేవుని వెదకువాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి; మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు (రోమా 3:10-12).

అయితే యేసు భిన్నమైనవాడైయున్నాడు. ఆయన పాపములేనివాడుగా జన్మించాడు, పరిపూర్ణంగా పాపరహితమైయుండిన జీవితం జీవించాడు. హెబ్రీ 4:14, 15 మరియు 9:14 వంటి వాక్య భాగాలలో, ఆయన పాపరహితుడను విషయమును బైబిలు నిర్దిష్టంగా చెప్పుతుంది. కాబట్టి, యేసు నిజమైన మరియు సంపూర్ణమైన మానవ స్వభావం కలిగియుండెననే నిశ్చయతతో, ఈ అభిప్రాయాన్ని మనమెలా సమ్మతిస్తాము? నిజమే, అయితే ఆజ్ఞను అతిక్రమించడం ద్వారా పాపము చేయుట, పాపము చేయుటకుగల సామర్థ్యం సహితం, మానవుడైయుండుటకు ఆవశ్యకమైనవి కావనేది దీనికి సామాన్య సమాధానమైయున్నది.

మానవాళిని పాపము చేయగల సామర్థ్యముతో దేవుడు ఆదిలోనే సృజించాడనేది నిజమే. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును వారు తిన్నప్పుడు, ఆదాము మరియు హవ్వ దీనిని ఆదికాండము 3వ అధ్యాయంలో రుజువుచేసారు. కాని పాపము చేయక మునుపు, వారు మానవులైయుండిరని మనము అంగీకరించవలసియుంటుంది. కాబట్టి, పాపము చేయకుండా ఉండగల మానవుడుండుట సాధ్యమే.

వాస్తవానికి, మనము మరణించి పరలోకమునకు వెళ్లినప్పుడు, హెబ్రీ 12:23 బోధిస్తున్నట్టుగా, పాపము చేయుటకుగల సామర్థ్యమును మనము వాస్తవంగా కోల్పోవుదుము. కాని, మనము యింకను సంపూర్తిగా మానవులమై యుందుము. కాబట్టి, పాపము ఈ పడిపోయిన లోకములో మన స్వభావముగా ఉన్నప్పటికీ, రానున్న లోకములో అది మన స్వభావము కాదు. కాబట్టి, పాపిష్ఠితనము మానవాళి యొక్క ఆవశ్యకమైన గుణము కాదు. ఇందుచేతనే, యేసు యొక్క మానవ స్వభావంలో, మానవుడై యుండుటకు ఆవశ్యకమైన గుణములు మరియు నడవడిలోని విశిష్ట లక్షణములన్నీ ఉన్నాయని మనము చెప్పుతున్నాము.

రెండు స్వభావాలు అనగా మానవ స్వభావం, మరియు దైవిక స్వభావం కలిగియున్నవాడు ఈయన ఒక్కడు మాత్రమే అనే వాస్తవము యేసును భిన్నమైనవానిగా చేయుచున్న మరొక విషయమైయున్నది. ప్రతి మానవునికి ఒకే ఒక స్వభావం: మానవ స్వభావం ఉన్నది. కాని యేసు ఒక ప్రక్క దేవుడును మరొక ప్రక్క మానవుడునైయున్నాడు, ఒకే సమయంలో సంపూర్ణ మానవుడు మరియు సంపూర్ణ దేవుడునైయున్నాడు.

క్రీస్తు కలిగియున్న రెండు స్వభావాలు ఆయన మూర్తిమంతములో ఎలా ఐక్యమైయున్నాయో, బైబిలు సుస్పష్టంగా చెప్పడం లేదు. ఈ ఐక్యతను వివరించుటలో ఎదురైన కష్టాలు మూలాన ఆది సంఘంలో అనేక వివాదాలు తలెత్తాయి. కాని ఎట్టకేలకు సంబంధిత వివరాలు వర్ణింపబడినప్పుడు వారు లేఖనాలను మించి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వెళ్లకుండా, క్రీస్తు యొక్క ఒక్క మూర్తిమంతము మరియు ఆయన కలిగియుండిన రెండు స్వభావాలను నిశ్చయపరచిన మాటలను సూచించుటతో సంఘము ఈ వివాదాన్ని పరిష్కరించుకున్నది.

క్రీస్తు మూర్తిమంతములో మానవ మరియు దైవికమైన స్వభావమున్నదని వర్ణించడానికి మనము ప్రయోగించు సాంకేతికపరమైన పదము, "మూలతత్త్వము ఐక్యత" అయ్యున్నది. ఆధునిక చెవులకు ఇదొక వింతైన పదముగా వినిపించినప్పటికిని, ఆది సంఘములో ఈ పదము ప్రయోగింపబడిన తీరును మనము ఆలోచించినప్పుడు మనకిది అర్థమవుతుంది. మనము ఒక మూర్తిమంతమును (వ్యక్తిని), ప్రత్యేకించి త్రిత్వములోని ఒక పురుషమూర్తిని అని చెప్పుకునే వారిని సూచించడానికి, ఆది సంఘములో సర్వసాధారణంగా ప్రయోగించబడిన పదములలో మూలతత్త్వము ఒక పదమై యుండినది.

ఉదాహరణకు, ఆయన రచించిన ఆన్ ది హోలీ స్పిరిట్ అనే పుస్తకములోని 18వ అధ్యాయములో, నాలుగవ శతాబ్దమునాటి సంఘ పితరుడైన బాసిల్ మూలతత్త్వము అనే పదాన్ని ఈ క్రింది విధంగా ప్రయోగించాడు:

> ఒక తండ్రియైన దేవుడున్నాడు, ఒక్క అద్వితీయుడైన కుమారుడున్నాడు, మరియు ఒక్క పరిశుద్ధాత్మ ఉన్నాడు. మనము ఒక్కొక్క(రి) మూలతత్త్వమును ఒక్కొక్కటిగా ప్రచురము చేస్తాము.

"మేము ఒక్కొక్క పురుషమూర్తిని ఒక్కొక్కరిగా ప్రచురము చేయుచున్నాము" అని మనము చెప్పినట్లయితే మన భావం ఏమైయుంటుందో, అదే భావాన్ని బాసిల్ ఇచ్చట భావించాడు. అలాగైతే, మూలతత్త్వము యొక్క ఐక్యతను గూర్చిన సిద్ధాంతం, కుమారుడైన దేవుని మూలతత్త్వములో లేక పురుషమూర్తిలో దైవిక స్వభావము మరియు మానవ స్వభావము ఐక్యమైయుండుటతో వ్యవహరిస్తుంది. ఖచ్చితంగా చెప్పాలంటే, అది ఇలా ఉంటుంది:

> యేసు రెండు విలక్షణమైన స్వభావములు (దైవిక స్వభావం మరియు మానవ స్వభావం) గల ఒక్క పురుషమూర్తియై యున్నాడు, ప్రతి ఒక్క స్వభావం దాని సొంత గుణములను దాని యథాస్థానంలో నిలిపి ఉంచుకుంటుంది.

దాని సకల గుణములతో కూడిన సంపూర్ణ దైవత్వమును కుమారుడైన దేవుడు ఎల్లప్పుడు కలిగియున్నాడు. ఆయన గర్భము దాల్చబడి మానవునిగా జన్మించినప్పుడు, ఒక మానవునికి ఆవశ్యకమైయుండిన శరీరము మరియు ఆత్మ వంటి సకల గుణములను, ఆయన తన మూర్తిమంతములో చేర్చుకున్నాడు.

మూల తత్త్వము ఐక్యతను గూర్చి క్రొత్త నిబంధన తెలియజేయు ఒక చోటు, ఫిలిప్పీ 2:5-7, ఇచ్చట పౌలు ఇలా వ్రాస్తున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> . . . ఆయన (క్రీస్తు యేసు) దేవుని స్వరూపము కలిగినవాడైయుండి . . . మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను (ఫిలిప్పీ 2:5-7).

యేసు, దేవుడైయుండెను మరియు దైవిక స్వభావమును సంపూర్ణంగా కలిగియుండెననే విషయాన్ని పౌలు ఇచ్చట తేటతెల్లము చేస్తున్నాడు. ఆ తరువాత, ఆయన నరావతారమెత్తి, ఆయన అదివరకే కలిగియుండిన దైవిక స్వభావానికి మానవ స్వభావాన్ని చేర్చుకున్నాడు. "తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" అని పౌలు చెప్పుతున్న మాటలు, లేదా ఎక్కువ అక్షరార్థంగా తీసుకున్నట్లయితే, "తనను తాను ఏమీలేనివానిగా చేసుకున్నాడని" అర్థమిచ్చు మాటలు, కొన్ని పర్యాయాలు క్రైస్తవులను తికమకపెట్టాయి.

యేసు తన మహిమను, లేదా తన దైవిక స్వభావమును సహితం ప్రక్కన పేరుగా పెట్టేసాడని కొందరు పొరపాటున అనుకున్నారు. కాని మనము ఇదివరకటి పాఠములలో చూచినట్టుగా, ఇది అసాధ్యం. దేవుని స్వభావం స్థిరమైనది, అది మారదు. ఆయన పూర్తి స్వభావం మాట ఎలా ఉన్నా, దేవుడు తన అత్యావశ్యకమైన గుణములలో దేనినైనను పక్కనబెట్టడు.

అదృష్టవశాత్తు, దీనిని రెండు ప్రయోగాత్మకమైన పదజాలములతో వివరించడం ద్వారా పౌలు ఈ పదజాలము యొక్క అర్థాన్ని సుస్పష్టం చేసాడు: మనుష్యుల పోలికగా పుట్టెను, మరియు దాసుని స్వరూపమును ధరించుకొనెను. యేసు తనను తాను ఎలా "రిక్తునిగా చేసుకున్నాడు" లేక ఎలా "తనను తాను ఏమీలేనివానిగా చేసుకున్నాడు" అనే విషయాన్ని ఈ పదజాలములు మనకు చూపిస్తాయి. నిర్దిష్టంగా, యేసు దైవికమైన తన స్వభావమును కోల్పోవుట ద్వారా తనను తాను రిక్తునిగా చేసికొనలేదు, కాని ఒక అదనపు స్వభావాన్ని – తన దైవిక స్వభావము స్థానంలో కాదు, కాని తన దైవికమైన మహిమపై కేవలము ముసుగు కప్పిన మానవ స్వభావాన్ని – ధరించుకొనడం ద్వారా రిక్తునిగా చేసుకున్నాడు.

మూలతత్త్వము ఐక్యతను వివరించినది, క్రీ.శ. 451లో, ఆసియా మైనరు ఉత్తర భాగంలోని ఛాల్సిడాస్ పట్టణంలో సమావేశమైన విశ్వ క్రైస్తవ సమాలోచన సభ యొక్క విశ్వాస ప్రమాణము వర్ణించిన విషయం, బహుశా అత్యధికంగా ప్రఖ్యాతిగాంచిన ప్రకటనయై యుండవచ్చు. క్రీస్తు యొక్క మూర్తిమంతము మరియు స్వభావమును గూర్చిన సాంప్రదాయిక సిద్ధాంతములను ప్రతిరక్షించాలి, మరియు ఈ విషయాలకు సంబంధించిన అనేక విభిన్న కట్టుకథలను అంగీకరించకూడదను ఉద్దేశంతో ఛాల్సిడాస్ సమాలోచన సభ సమావేశమయ్యింది.

ఈ సమాలోచన సభ సిద్ధం చేసిన ప్రకటనకు, ఛాల్సిడోనియస్ విశ్వాస ప్రమాణము లేక "సంకేతము," మరియు "ఛాల్సిడాస్ నిర్వచము"వంటి నానా పేర్లున్నాయి. సంబంధిత సంగ్రహము ఈ క్రింది విధంగా ఉన్నది:

> మన ప్రభువైన యేసు క్రీస్తు దైవత్వములో పరిపూర్ణుడైయున్నాడు మరియు పురుషత్వంలో కూడా పరిపూర్ణుడైయున్నాడు; నిజముగా దేవుడును, నిజముగా

> మానవుడునై, హేతుబద్ధమైన ఒక ఆత్మ మరియు ఒక శరీరము కలిగియున్నాడు . . . సమస్త విషయములలో మనవంటివాడును, పాపము లేనివాడును . . . ఎటువంటి అస్పష్టతయైనను లేనివాడుగా, మార్పులేనివాడుగా, విభాగింపబడనివాడుగా, వేరుచేయబడనివాడుగా, రెండు స్వభావములతో అంగీకరింపబడవలసినవాడై యున్నాడు; ఐక్యతను బట్టి స్వభావముల ప్రత్యేకత ఎవ్విధంగాను తొలగింపబడదు, కాని ప్రతి స్వభావం యొక్క ధర్మం భద్రపరచబడుతుంది, ఒక్క పురుషమూర్తిలోను, ఒక్క మనుగడలోను ఏకాభిప్రాయంతో సమ్మతిస్తుంది.

**ఛాల్సిడోనియా విశ్వాస ప్రమాణములోని భాష ఎక్కువగా సాంకేతికపరమైనదైయున్నది. కాని మనము దీనిని రెండు విషయాలలో క్రోడీకరించవచ్చు. ఒక ప్రక్క, యేసు ఒకే మూర్తిమంతమును కలిగియున్నాడు. ఒక మానవుడు వాని శరీరంలో దైవికమైన మూర్తిమంతమునకు అతిథేయియై యున్నాడన్నట్టుగా, ఆయన ఇరువురు పురుషమూర్తులు గలవాడు లేదా రెండు మనస్సులుగలవాడు కాడు. మరియు దైవికమైన ఒక పురుషమూర్తి ఒక మానవునితో కలిసిపోయాడన్నట్టుగా, ఆయన ఏదో ఒక విధంగా ఇరువురు ప్రత్యేక పురుషమూర్తుల లేదా మనస్సుల కలయికయైయున్న లేక మిశ్రమజాతియైయున్న ఒక మూర్తిమంతము కాడు. ఆయన ఎల్లప్పుడును దేవుని కుమారునిగా పిలువబడిన ఒకే నిత్య పురుషమూర్తియై యున్నాడు, అయ్యుండినాడు.**

**అదే సమయంలో, యేసు రెండు విలక్షణమైన స్వభావములను కలిగియున్నాడు: మానవ స్వభావం మరియు దైవిక స్వభావం. ఈ రెండు స్వభావములు, తండ్రి స్వభావం సంపూర్తిగా దైవికమైనదిగాను, మానవుల స్వభావం పూర్తిగా మానవ సంబంధమైనదైయున్నట్టుగా, అఖండము మరియు సర్వస్వమునైయున్నవి. యేసు, దైవత్వమునకు ఆవశ్యకమైయున్న ప్రతి గుణమును, మానవత్వమునకు ఆవశ్యకమైయున్న ప్రతి గుణమును కలిగియున్నాడు.**

**ఇంతేకాకుండా, యేసు యొక్క రెండు స్వభావములు ఒకదాని నుంచి మరొకటి విలక్షణమైనవైయున్నవి. దైవికమైన మరియు మనవ సంబంధమైన ఈ రెండు గుణములను మిళితం చేయు మిశ్రమజాతి స్వభావము ఆయనకు లేదు. సరికదా, ఆయన కలిగియున్న మానవ సంబంధమైన గుణములు దైవికమైన తన గుణములను ఆటంకపరచవు, లేదా ఆయన కలిగియున్న దైవికమైన గుణములు మానవ సంబంధమైన గుణములను పెంపొందించవు. ప్రతి ఒక్క స్వభావం సంపూర్తిగా మార్పులేనిదిగానే నిలిచియుంటుంది.**

> దేవునికిని మానవునికిని మధ్యవర్తియైనవాడు, గొప్ప ప్రధాన యాజకుడు సంపూర్ణంగా దేవుడును మరియు సంపూర్ణంగా మానవుడునైయుండుట ఎంతో కీలకమైనదైయున్నదని హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక నొక్కివక్కాణిస్తున్న విధానం



**వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.**

ఎంతో జిజ్ఞాసను పురికొల్పు విషయమైయున్నదని నేననుకుంటున్నాను. ఆయన నిత్యం శక్తిగల తన వాక్కు చేత సమస్తమును ఆదుకొను సృష్టికర్తయైన దేవుడైయున్నాడు. ఆయన సంపూర్ణంగా దేవుడైయున్నాడు. మరియు, మనకు సంపూర్తిగా మానవుడైయున్న ఒక ప్రధాన యాజకుడు అగత్యమైయున్నందునుబట్టి మన నిమిత్తము, ఆయన మనము కలిగియున్న అవే రక్తమాంసములను ధరించుకున్నాడని హెబ్రీ పత్రిక చెబుతుంది. ఆయన మన సహోదరుడు. ఆయన మనవంటి మానవ స్వభావమును పంచుకొనుచు, నిరపేక్షమైన విధేయతతో ప్రతి పరీక్షను మరియు ప్రతి శోధనను సహించినవాడై, మానవుడుగా పరీక్షింపబడమంటే ఏమిటో ఎరిగినవాడై, ఆయన మన కొరకు విజ్ఞాపనములు చేయగలడు. కాబట్టి, మనకొక మానవ ప్రధాన యాజకుడు అవసరమైయున్నాడు. ఒక సహోదరుడు అగత్యమైయున్నాడు. మన నిమిత్తము విజ్ఞాపనములు చేయడానికి నిరంతరము జీవించు దైవికమైన ప్రధాన యాజకుడు కూడా మనకు అవసరమైయున్నాడు. వీటన్నిటిని మనము యేసు క్రీస్తును ఒక పురుషమూర్తిలో కలిగియున్నాము.

— డా. డెన్నిస్ జాన్సన్

క్రీస్తు యొక్క మానవత్వం, ఆయన అనుచరులముగా మనము జీవించు విధానము కొరకు అనేక అంతర్భావాలుగలదైయున్నది. 1 తిమోతి 2:5లో పౌలు వ్రాస్తున్నట్టుగా, ఆయన మరణము ద్వారా మనము క్షమింపబడి తండ్రితో సంపూర్తి సమాధానముగలవారమై జీవించునట్లు, మనకును దేవునికిని మధ్య కార్యసార్ధకమైన మానవ మధ్యవర్తిని మనము కలిగియున్నాము. రోమా 5:12-19లో పౌలు బోధించినట్టుగా, రెండవ ఆదాముగా, ఆయనయందు విశ్వాసముంచువారిలో నుంచి యేసు ఒక నూతన మానవ జాతిని కలుగజేసాడు, మనకు సృష్టిలో గౌరవనీయమైన మరియు ఘనతగల ఒక స్థానమును పునరుద్ధరించాడనేది దాని అర్థమైయున్నది. ఇందు మూలముగా, మనము దేవుణ్ణి సంతోషపరచు విధానాలలో జీవించుటకును, లోకమును మరి ఎక్కువగా పరలోకసంబంధమైన ఆయన రాజ్యముగా మార్చుటకును తగు శక్తిగలవారమైయున్నాము. వ్యక్తిగత విషయంలో, మన జీవితాలలో మనము పాపము మరియు శ్రమతో పోరాడునప్పుడు, సంపూర్తిగా మానవుడైయున్న మన రక్షకుడు అర్థంచేసుకుంటాడు మరియు మన బాధలలో మరియు బలహీనతలలో మన యెడల తన సహానుభూతిని ప్రదర్శిస్తాడని ఎరిగినవారమై, మన శ్రమలు తీరు విధంగా మన పట్ల ప్రతిస్పందించడానికిని, మన గుణశీలమును బలపరచునట్లును, మన నిత్య బహుమానమును పెంచునట్లును ఆయనను ఆసక్తిగలవానిగా చేయుచు, మనము కృపాసనమును ధైర్యముతో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సమీపించవచ్చు. క్రీస్తు యొక్క సంపూర్ణ మానవత్వం మన జీవితాలను ప్రభావితం చేయు లెక్కలేనన్ని విధానాలలో మచ్చుకు ఇవి కొన్ని మాత్రమే.

మన పాఠంలో మనము ఇంతవరకు, యేసు క్రీస్తు యొక్క దైవత్వమును మరియు ఆయన మానవత్వమును అన్వేషించాము. ఇప్పుడు, అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో పేర్కొనబడిన క్రీస్తు పనులపై మన దృష్టిని కేంద్రీకరించవచ్చు.

## పని

గత కొన్ని వందల సంవత్సరాలుగా, యేసు చేసిన కార్యమును గూర్చి రెండు అభిప్రాయాలలో మాటలాడుట దేవశాస్త్ర పండితులకు సర్వసామాన్యమైపోయింది. మొదటిది, ఆయన అవమానపరచబడుట. ఈ విషయంలో, దుర్బలమైన మానవ స్వభావమును ధరించుటకును మరియు పతనమైన మానవాళిని విమోచించునట్లు శ్రమల ననుభవించుటకును, వినమ్రుడై దిగివచ్చుట ద్వారా ఆయన తనను తాను తగ్గించుకున్నాడు. రెండవది, ఆయన హెచ్చింపబడ్డాడు. ఈ విషయంలో, క్రీస్తు యొక్క నిగూఢమైన దైవిక మహిమకు తండ్రియైన దేవుడు తెరదించాడు, అదనపు గౌరవమును మరియు పొగడ్తను ఆయనపై కుమ్మరించాడు. ఈ వర్గములు అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో సువిదితంగా పేర్కొనబడలేదు, కాని యేసు చేపట్టిన కార్యమును గూర్చి మనము ఆలోచించడానికి అవి మనకు అత్యంత సహాయకరమైన మార్గాలై ఉన్నాయి.

మనము యేసు కార్యము గూర్చి ఈ పాఠంలో ఆలోచించునప్పుడు, మొదటిదిగా ఆయన అవమానపరచబడుట, ఆయన మహిమను కప్పిపుచ్చిన లేక ఆయన మహిమపై ముసుగు వేసిన విషయాలను గూర్చి చూస్తాము. రెండవదిగా, ఆయన హెచ్చింపబడుట, ఆయన మహిమను బయలుపరచిన, భవిష్యత్తులో అది మరి ఎక్కువ మహిమగలదై యుండు కార్యమును గూర్చి యోచిస్తాము. ఆయన ఈ లోకంలో పరిచర్య చేయుచుండిన రోజులలో క్రీస్తు అవమానపరచబడుటతో మొదలుపెట్టుదాము, రండి.

### అవమానము

యేసు చేపట్టిన కార్యము అవమానపరచబడిన విషయం అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో ఈ క్రింది విధంగా పేర్కొనబడియున్నది:

> ఈయన పరిశుద్ధాత్మ వలనకన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు
> పుట్టెను.
> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
> ఆయన అదృశ్యలోకములోనికి దిగెను.

పేర్కొనబడిన ప్రతి ఒక్క కార్యములో, దేవుని కుమారుడు, ఆయన మహిమ మరుగున ఉండునట్లు, అది కంటికి కనబడకుండా దాగియుండునట్లు చేసాడు, మరియు శ్రమల ననుభవించుటకును, అగౌరవపరచబడుటకును తనను తాను అప్పగించుకున్నాడు. కుమారుని దైవిక స్వభావం స్థిరమైనది గనుక, అది అవమానపరచబడలేకపోయింది. కాబట్టి, ఆయన అవమానపరచబడటం, ఆయన యొక్క మానవ స్వభావమునకే పరిమితమయ్యింది. అట్లయినప్పటికిని, ఆయన మానవ స్వభావం తన మూర్తిమంతముతో పరిపూర్ణంగా ఐక్యమై యున్నందునుబట్టి, అట్టి అవమానమును పూర్తిగా దైవికమైన ఆయన మూర్తిమంతము అనుభవించింది.

ఈ పాఠంలో, మనము యేసు అవమానపరచబడుటకు సంబంధించిన కార్యములను రెండు శీర్షికల క్రింద క్రోడీకరిస్తాము: ఆయన నరావతారము మరియు సిలువ శ్రమానుభవము. ఆయన మానవుడుగా ఈ లోకానికి వచ్చినప్పుడు దాల్చిన నరావతారము గూర్చి తెలిసికొనుటతో మొదలుపెట్టుదము.

## నరావతారము

దేవశాస్త్రమునకు సంబంధించిన "నరావతారము" అనే పదము, యేసు చిరకాలం ఉండగల మానవ స్వభావమును ధరించుటను సూచిస్తుంది. అక్షరాలా, "నరావతారము" అనే పదము "శరీరమును ధరించుటను," అనగా, మానవ శరీరమును ధరించుటను సూచిస్తుంది. కాని మనము ఇదివరకు చూచినట్టుగా, యేసు మానవ ఆత్మను కూడా కలిగియుండినాడని క్రైస్తవ దేవశాస్త్రము క్రమంగా తెలియజెప్పింది. కాబట్టి, మనము దేవశాస్త్రములో నరావతరము గూర్చి చెప్పుకొనునప్పుడు, సర్వసాధారణముగా యేసు యొక్క మానవ స్వభావమంతటిని ప్రస్తావిస్తుంటాము. క్రీస్తు నరావతరమును గూర్చి లేఖనము, యోహాను 1:14; ఫిలిప్పీ 2:6, 7; మరియు హెబ్రీ 2:14-17 వంటి అనేక చోట్ల ప్రస్తావిస్తుంది.

యోహాను 1:1,14 సాంకేతికపరమైన "నరావతారము" అనే పదమునకు బహుశా మూలాధారమై యుంటుంది. ఒకసారి గమనించండి:

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను . . . ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను (యోహాను 1:1,14).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని కుమారుడు శరీరధారి –నరావతారమునకు అక్షరార్థము – అయ్యాడని యోహాను చెప్పుతున్న విషయాన్ని గమనించండి. యేసు, నిజమైన మానవ శరీరంతో పాటు, నిజమైన మానవ స్వభావం ధరించాడని యోహాను భావిస్తున్నాడు.

అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో, యేసు నరావతారమెత్తుటకు సంబంధించిన కార్యములు ఆయన గర్భమున దాల్చబడుట మరియు జన్మించుట. ఇంతకు ముందు వీటిని యేసు తరమును గూర్చి మాట్లాడుతూ చర్చించాము, మరియు అవి ఆయన మానవత్వమును రుజువుచేస్తున్నాయని చూపాము. ఇప్పుడు, ఇవే సంఘటనలను మనము మరొక పర్యాయం యోచిస్తాము, కాని ఈ సారి యేసు మెస్సీయగా చేపట్టిన కార్యము కోణంలోదృష్టిస్తాము. యేసు ఎందుకు నరావతారమెత్తాల్సి వచ్చింది? తద్వారా ఆయన సాధించినదేమిటి?

యేసు నరావతారమెత్తుట వలన కనీసం మూడు విషయాలు సాధింపబడినవని లేఖనము మనకు బోధిస్తుంది: మొదటిది, దేవుని కుమారుడైనవాడు దావీదు వంశస్థుడైన రాజై యుండునట్లు ఆయనకు చట్టపరమైన హక్కునొసగింది. రెండవది, ఆయన సార్థకమైన ప్రధాన యాజకుడై యుండునట్లు ఆయనకు అవసరమై యుండిన కనికరము మరియు సహానుభూతిని అది సమకూర్చింది. మరియు మూడవదిగా, యేసు పాపప్రాయశ్చిత్త బల్యర్పణ అగునట్లు నరావతారము అగత్యమయ్యింది. ఈ మూడింటిని క్లుప్తంగా తెలుసుకుందాము, దావీదువంశస్థుడైన రాజు ఒక మానవుడై యుండాల్సిందనే వాస్తవముతో మొదలుపెట్టుదము.

దేవుడు దావీదునకు చేసిన వాగ్దానములను నిలుపుకొనునట్లు మెస్సీయ మానవుడై యుండాల్సిందని మనమిదివరకే పేర్కొన్నాము. కాబట్టి ఈ సమయంలో, యేసు నరావతారమెత్తుట, ఆయన దావీదు వంశస్థుడైన రాజైయుండు హక్కును ఆయనకు ఇచ్చిన విధానాన్ని మనము ఆలోచిస్తాము. దావీదు సింహాసనమును స్వాస్థ్యముగా పొందడానికి అవసరమగు చట్టపరమైన హక్కు కుమారుల ద్వారా మాత్రమే సాధ్యమౌతుందనేది మనముందున్న సమస్యయైయున్నది. కాబట్టి, ఆయనకు దావీదు వంశములో నుంచి వచ్చిన మానవుడైన తండ్రి ఉన్నప్పుడు మాత్రమే యేసు దావీదు సింహాసనముపై స్వాధికారంతో ఆసీనుడు కాగలడు.

ఈ సమస్యను పరిష్కరించడానికి, యోసేపునకు ప్రధానము చేయబడిన కన్య మరియ ద్వారా యేసు నరావతారమెత్తాడు. మత్తయి 1వ అధ్యాయం మరియు లూకా 3వ అధ్యాయంలో మనము యేసు వంశావళులను చూచుచున్నట్టుగా, యోసేపు ప్రత్యక్షముగా చట్టపరమైన దావీదు వంశస్థుడై యుండెను. కాబట్టి, యోసేపు మరియను వివాహమాడి యేసును పెంచి పెద్దచేసినప్పుడు, యేసు యోసేపు యొక్క చట్టపరమైన వంశావళిని పొందాడు, మరియు దానితో పాటు మెస్సీయయైన రాజైయుండు హక్కును సహితం సంపాదించుకున్నాడు.

నరావతారము, దేవుని కుమారుడైనవాడు దావీదు వంశస్థుడైన రాజై యుండు హక్కును ఇచ్చుటతోపాటు, ఆయన తన ప్రజల పక్షంగా సార్థకమైన ప్రధాన యాజకుడై యుండునట్లు ఆయనకు కనికరమును మరియు సహానుభూతిని సహితం సమకూర్చింది.

> యేసు యొక్క నరావతారము, మన బలహీనతలను అనుభవించుటను బట్టి ఆయన హృదయం కరిగిపోయేంతటి ఒక ప్రధాన యాజకునిగా ఆయనను చేసిందని బైబిలు మనకు తెలియజెప్పుతుంది. అనగా, మానవుడై యుండుటలోగల సంపూర్ణతను ఆయన ఎరిగియుండనట్లైతే, మరియు మనతోపాటు మరియు మన కొరకు ఆయన దానిని అనుభవించియుండనట్లైతే, ఆయన అయియుండు లేదా అయియుండగలవాని కంటే మరి ఎక్కువ సార్థకమైన ప్రధాన యజకుడై యున్నాడని అర్థం. ఇదంతా వేరువేరు రీతుల్లో ప్రదర్శింపబడినది. యేసు తన సొంత జీవితం మరియు అనుభవంలో, పతనమైన ఈ లోకంలో మన వలెనే అవే పరిధుల్లో గల మానవ సమస్యలను ఎదుర్కొన్నాడు, మరియు ఈ పడిపోయిన లోకములో జీవించు ప్రతి ఒక్కరు అనుభవించు దుఖం మరియు నిరాశలు శరీరధారియైన దేవునికి తెలిసేయున్నది. ఇది ఆయనకు ఏదో ఒక సిద్ధాంతపరమైన విషయం కాదు, ఆయన ఎక్కడో ఆకాశమహాకాశంలో దూరంగా, గతించిన ధూళిమయమైన నిత్యత్వములో ఉండి, దానిని గూర్చి ఊహాకల్పనలు చేసుకుంటూ ఉండినది ఏదో ఒక అంశం కాదు. ఇది అల్పమైన మన శరీరమును ధరించి, అల్పమైన మన రక్తమాంసములు గలవాడై, ఆయన తానే స్వయంగా అనుభవించిన సత్యమైయున్నది.
>
> — డా. జే. లిగోన్ డంకన్ III

హెబ్రీ పత్రిక రచయిత నరావతారమును గూర్చిన ఈ కోణాన్ని హెబ్రీ 2:17-18లో చర్చించాడు. ఆయన అక్కడ ఏమి వ్రాసాడు వినండి:

> కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయ గలవాడై యున్నాడు (హెబ్రీ 2:17-18).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నరావతారము, యేసు దావీదు వంశస్థుడైన రాజైయుండు హక్కును, మరియు సార్థకమైన ప్రధాన యాజకుడై యుండు అనుభవమును కూడా సమకూర్చుటతోపాటు, ఆయన తన ప్రజల పాపములకు ప్రాయశ్చిత్త బలియగుటకు అవసరమగు సామర్థ్యమును సహితం కలుగజేసింది.

మనము ఈ పాఠంలో ఇదివరకే నేర్చుకున్నట్టు, తన ప్రజల స్థానంలో మరణించునట్లు యేసు మానవుడైయుండాల్సిన అవసరం ఏర్పడింది. కాని ప్రాయశ్చిత్తం కొరకు ఆయన మానవుడైయుండుట ఎందుకింత ఆవశ్యకమయ్యింది? మానవాళి పాపముల కొరకైన విమోచన క్రయధనముగా దేవుడు మానవ మరణమును విధించాడనేది ఇందుకు సమాధానమైయున్నది. ఈ విషయాన్ని లేఖనము ఆది. 217, రోమా 5:12, రోమా 6:23, యాకోబు 1:15, మరియు అనేక ఇతర చోట్ల బోధిస్తుంది. ఆదాముతో ఆరంభమై, పాపము మానవ జాతి మొత్తానికే విస్తరించింది, చట్టపరమైన మానవ మరణమును జరిమానాగా విధించింది. అందుచేత, నిజమైన, రక్తమాంసములుగల మానవుని మరణం మాత్రమే దేవుడు కోరిన దానిని సమకూర్చగలిగింది.

రోమా 5:15-19లో, యేసు యొక్క మానవత్వం మరియు మన రక్షణకు మధ్య గల సంబంధాన్ని పౌలు వివరిస్తున్న విధానాన్ని ఒకసారి గమనించండి:

> అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధమువలన అనేకులు చనిపోయినయెడల మరి యెక్కువగా దేవుని కృపయు, యేసు క్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులకు విస్తరించెను. మరియు పాపము చేసిన యొకనివలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధమూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను; కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. మరణము ఒకని అపరాధము మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు. కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యులకందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవ ప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు (రోమా 5:15-19).

ఆదాము చేసిన పాపమునకు యేసు యొక్క మానవ నీతి, ప్రతిరూపము మరియు చికిత్సయై యుండినదని పౌలు, పదే పదే నొక్కివక్కాణించాడు. ఆదాము విరుగగొట్టిన దానిని సరిచేయునట్లు యేసు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**మానవుడై యుండాల్సివచ్చిందనే విషయాన్ని పౌలు కావలసినంత స్పష్టంగా తెలియజెప్పాడు. దేవుడు మానవాళిపై విధించిన దండనను భరించునట్లు, తన నీతిని ఇతర మానవులకును విస్తరింపజేయునట్లు ఆయన మానవుడైయుండాల్సి వచ్చింది.**

> కొన్ని పర్యాయాలు సాంప్రదాయవాదులము, సౌవార్తీకరణ ఉద్యమకారులైన క్రైస్తవులముగా మనము వాస్తవంగా మనలను రక్షించేది క్రీస్తు యొక్క మానవత్వమే అనే విషయాన్ని మరచిపోయి, ఆయన యొక్క దేవత్వమును ఎక్కువగా నొక్కివక్కాణిస్తుంటాము. యేసు నిజమైన మానవుడైనందునుబట్టి ఆయన మన కొరకు, మన పాపముల ప్రాయశ్చిత్తం కొరకు శ్రమనొందాడు, మరణించాడు. కాబట్టి, యేసు యొక్క మానవత్వం మన రక్షణ కొరకు అగత్యమైయున్నది.
>
> — డా. మార్క్ స్ట్రాస్

**యేసు నరావతారమును గూర్చిన గ్రహింపును మన మనస్సులో ఉంచుకొని, ఇప్పుడు అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో పేర్కొనబడినట్లు, ఆయన అవమానపరచబడుటకు సంబంధించిన రెండవ కోణం, ఆయన శ్రమానుభవాలను అన్వేషిద్దాము.**

## శ్రమానుభవము

**శ్రమానుభవము అనే ధర్మశాస్త్ర సంబంధమైన పదము, పస్కో అనే గ్రీకు క్రియా పదము నుంచి ఉత్పన్నమవుతుంది, "శ్రమనొందు" అని అర్థమిస్తుంది. యేసు పట్టబడిన రాత్రితో మొదలుపెట్టి అది ఆయన అనుభవించిన శ్రమలను మరియు మరణమును సూచిస్తుంది. యేసు శ్రమానుభవము అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ఈ క్రింది మాటలలో పేర్కొనబడింది:**

> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
> ఆయన అదృశ్యలోకములోనికి దిగెను.

**యేసు పట్టబడుట, శ్రమనొందుట మరియు సిలువవేయబడుటను గూర్చి క్రైస్తవులలో అధిక శాతం ఎరుగుదురు. కాబట్టి ఈ వివరాలలోకి వెళ్లే బదులు, యేసు ఈ సంఘటనలకు తనను తాను గురి చేసుకున్న హేతువుపై మన దృష్టిని కేంద్రీకరిద్దాము.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు శ్రమానుభవమునకు సంబంధించినంత వరకు, యేసుకు విధేయతను బోధించాల్సిన మరియు ఆయనను తండ్రియైన దేవునికి అప్పగించాల్సిన అవసరముండిందని లేఖనము వివరిస్తుంది. హెబ్రీ 5:8లో ఇలా వ్రాయబడియున్నది:

> . . . తాను (యేసు) పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను (హెబ్రీ 5:8).

1 పేతురు 2:20-21లో పేతురు ఇలా వ్రాస్తున్నాడు:

> . . . మేలుచేసి బాధపడునప్పుడు మీరు సహించినయెడల, అది దేవునికి హితమగును. ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను (1 పేతురు 2:20-21).

ఆయన శ్రమలననుభవించుట ద్వారా, క్రీస్తు తండ్రి చిత్తమును నెరవేర్చాడు, మరియు తద్వారా తనను తాను తండ్రి వశం చేసుకున్నాడు. తండ్రికి పరిపూర్ణంగా లోబడుట ద్వారా, ఆయన నిత్య ప్రతిఫలమును సంపాదించుకున్నాడు — ఆ ప్రతిఫలమును ఆయన ఇప్పుడు మనతో కృపాసహితంగా పంచుకొనుచున్నాడు.

కాని క్రీస్తు పొంతి పిలాతు అధికారం క్రింద అనుభవించిన శ్రమ అంతటితో ముగియలేదు; అది ఆయన సిలువవేయబడుట ద్వారా మరణము పాలగునంత వరకు కొనసాగింది. బహుశా క్రీస్తు అవమానపరచబడుటకు సంబంధించిన కార్యములోని ఈ కోణం సుప్రసిద్ధమైనదై యుంటుంది, అందులో కూడా సహేతుకమున్నది: మన పాపములకు ప్రాయశ్చిత్తం కలుగజేసి మా రక్షణ కార్యమును నేరవేర్చునది, ఆయన మరణమే.

> పాపము నిమిత్తమైన ప్రభువైన యేసు మరణం, క్రొత్త నిబంధన యందంతటను ఇలాగే నివేదింపబడియున్నది, ఒకరు దీనిని ఇలా చెప్పగలిగినట్లయితే, ప్రయోజనకరమైన పనిచేసింది, ఎందుకనగా ఆయన మనము అనుభవించాల్సిన శిక్షకు ప్రత్యామ్నాయమయ్యాడు. "ప్రత్యామ్నాయము" అనగా ఆయన మన స్థానాన్ని తీసుకున్నాడు, అనగా దేవుని నియమమును అతిక్రమించినందునుబట్టి మనమందరము అర్హులమైయుండిన శిక్షను, ఆయన నియమమును ఉల్లంఘించినందుకు మనము అనుభవించాల్సి ఉంటుందని దేవుడు సెలవిచ్చిన శిక్షను వహించాడనే వాస్తవం బయటపడుతుంది. దేవుని స్వభావమే ఇలాంటిది – అనగా, ఇది ఆయన వాస్తవికమైన పరిశుద్ధతయైయున్నదని నా భావం – పాపమున్న చోట, ప్రతిక్రియ ఉండాలనేది ఆయన స్వభావం. శిక్షను అపరాధులమైన మన భుజముల మీది నుంచి తొలగించి, నేనీవిధంగా చెప్పగలిగినట్లయితే, అమాయకుడు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నిరపరాధియైనవాడు, నరావతారమెత్తిన తన కుమారుని భుజముల మీదికి మళ్లించడము, దేవుడు ప్రణాళిక వేసిన ఆశ్చర్యకరమైన, జ్ఞానయుక్తమైన, ప్రేమపూర్వకమైన రక్షణ మార్గమైయుండినది, ఈ విధంగా ఆయన కుమారుడు పాత నిబంధనయందంతటను కోరబడిన లోపరహితమైన జంతు బల్యర్పణల విధానాన్ని నెరవేర్చుచున్నాడు.
>
> — డా. జే.ఐ. పెక్కర్

క్రీస్తు సిలువవేయబడుట, సువార్తకే ప్రధానాంశమై యుండిందని అపొస్తలుడైన పౌలు తరచుగా వర్ణించాడు. ఒక ఉదాహరణగా, గలతీ 2:20-21లో ఆయన ఏమని రాసాడో, రండి, అందరము కలిసి చదువుదాము:

> నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను. నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతి ధర్మశాస్త్రమువలననైతే, ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే (గలతీ 2:20-21).

క్రీస్తు మరణము మన రక్షణను నెరవేర్చిన ప్రధాన కార్యమైయుండినది. ఈ హేతువునుబట్టియే, అది చరిత్రయందంతటను నివేదింపబడుచున్న సువార్తలోని ప్రధాన వాస్తవమైయుంటున్నది. యేసు సిలువవేయబడిన తరువాత, ఆయన దేహము సమాధిలో పాతిపెట్టబడింది, అది అచ్చట మూడు దినములు నిర్జీవముగా ఉండింది.

సంపూర్ణంగా మానవుడైయుండినందున, యేసు సామాన్య మానవ మరణానుభావాన్ని అనుభవించాడు. ఈ వాస్తవాన్ని అపొస్తలుల విశ్వాస ప్రమాణము, "ఆయన అదృశ్యలోకములోనికి దిగెను" అనే మాటలలో చెబుతుంది. ఈ సమయంలో, యేసు దేహము సమాధిలో ఉంటుండగా, ఆయన ఆత్మ మృతుల లోకంలోనికి దిగివెళ్లినది.

"అదృశ్య లోకములోనికి దిగెను" అనే పదజాలము యొక్క అర్థం విషయంలో ఆధునిక దేవశాస్త్ర పండితులు అందరూ ఏకీభవించడంలేదని మనము పేర్కొనవలసియున్నది. నేటి అనేక సంఘాలు యేసు పాతిపెట్టబడినాడనే అర్థమిచ్చునట్టుగా మాత్రమే ఈ మాటలకు అర్థవివరణనిస్తున్నారు. కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఉద్దేశించిన అర్థం ఇది కాదనే విషయం స్పష్టంగా తెలిసిపోతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒక ప్రక్క, యేసు పాతిపెట్టబడెను, మరియు ఆయన అదృశ్య లోకములోనికి దిగెను, ఈ రెండు విషయాలను అపొస్తలుల విశ్వాస ప్రమాణము పేర్కొనుచున్నది. అన్ని విధాలా, ఈ పదజాలములు వేరువేరైయున్నవి మరియు చరిత్ర గ్రంథాలలో వరుసగా గ్రంథస్థం చేయబడియున్నవి.

మరొక ప్రక్క అదృశ్యలోకము అనే పదజాలము "భూమి క్రింది భాగము" అనే సామాన్య అర్థమిస్తుందనేది వాస్తవమైయుండగా, లేఖనాలలోని మరియు ఆది సంఘ రచనలలోని దాని ప్రయోగము దాదాపుగా ఎల్లప్పుడు మృతులైనవారి ఆత్మలుండిన అధోజగత్తును సూచించింది. ఇది ఆది సంఘంలో, ఉన్నది ఉన్నట్టుగా తీసికొనబడిన అర్థమైయుండిందని మనము ఎంచవచ్చు – ప్రాచీన క్రైస్తవులు "నరకము" అనే పదాన్ని ప్రయోగించినప్పుడు వారి మనస్సులలో సర్వసాధారణంగా ఉండిన అర్థం.

ఈ హేతువులనుబట్టి, యేసు ఆత్మ ఆయన మరణము మరియు పునరుత్థానము మధ్య కాలములో నిజముగా అధోజగత్తులోనికి దిగివెళ్లిన విషయాన్ని బోధించాలని అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఉద్దేశించిందనే ఒక తుది అభిప్రాయాన్ని మనము ఏర్పరచుకొనడం ఉత్తమం. కాని ఈ నరకము యొక్క స్వభావం ఏమైయుండినది?

ప్రాచీన ప్రపంచములో, ఈ విశాల విశ్వం తరచుగా నిటారుగానున్న నిర్మాణమును గూర్చిన భాషలో వర్ణింపబడింది. భూమి, మానవులు నివసించుచుండిన స్థలం, మధ్యలో ఉండింది. పరలోకం, దేవుడు మరియు ఆయన దూతల ప్రదేశం, ఆకాశంలో ఉన్నదని చెప్పుకొనబడింది. భూమి క్రింద ఒక ఛాయామయమైన అధోజగత్తు ఉండింది, అచ్చట మృతులైన వారందరి ఆత్మలుండినవి. హెబ్రీ పాత నిబంధనలో, ఈ స్థలము అతి సామాన్యంగా షియోల్ అని పిలువబడింది, గ్రీకు భాషలోని క్రొత్త నిబంధన మరియు గ్రీకు భాషలోనికి అనువదింపబడిన పాత నిబంధనలో, ఇది సామాన్యంగా "హేడ్స్" అని పిలువబడింది.

పాత నిబంధనలో, సన్మార్గులు మరియు దుర్మార్గులైనవారి ఆత్మలు, తుది తీర్పు కొరకు వేచియుంటూ, అచ్చట ఉంటుండినవని చెప్పబడుతుంది. ఏది ఏమైనా, క్రొత్త నిబంధనలో, లూకా 10:15లో మనము చూస్తున్నట్టుగా, పాతాళము సర్వసాధారణంగా దుర్మార్గుల ఆత్మలుండిన స్థలాన్ని సూచిస్తుంది. అట్లయినప్పటికిని, కనీసం యేసు పునరుత్థానమునకు మునుపు, నీతిమంతుల ఆత్మలు పాతాళములో ఉండినవని క్రొత్త నిబంధన రూఢిపరుస్తుంది. అత్యంత గమనార్హముగా, అపొ 2:27 నీతుమంతుడైన దావీదు రాజు పాతాళములో ఉన్న విషయం చెప్పుచున్నది.

అలాగని, పాతాళలోకంలో లేక నరకంలో నున్న ప్రతి ఒక్కరు సమానంగా చూడబడ్డారని అర్థం కాదు. లూకా 16:19-31లో మనము గమనిస్తున్నట్టు, లాజరు మరియు ధనవంతుని గూర్చి యేసు చెప్పిన ఉపమానములో, దుర్మార్గుల ఆత్మలను నీతిమంతుల ఆత్మల నుంచి ఒక మహా అగాధం వేరుచేసిందని సూచిస్తుంది. దుర్మార్గులు తీవ్రంగా యాతనపడుచుండగా, నీతిమంతులు ఎంతో హాయిగా ఆదరింపబడుచుండిరి. ఈ ఉపమానములో, అబ్రాహాము, ఆదరణ లభించుచుండిన చోట ఉంటున్నాడు. ఈ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

హేతువునుబట్టి, దేవశాస్త్ర పండితులు తరచుగా ఈ భాగాన్ని “అబ్రాహాము ప్రక్క” లేక యింకా ఎక్కువ అక్షరార్థంగా చెప్పుకుంటే, “అబ్రాహాము రొమ్ము” అని పిలుస్తున్నారు.

సంఘ పితరుడైన తెర్తుల్లు, మూడవ శతాబ్దంలోని తొలి రోజులలో రచించినప్పుడు, పాతాళ లోక భాగములను గూర్చిన సామాన్య నమ్మకమును వ్యక్తం చేసాడు. ఆయన రచించిన ఆన్ ది రిజరక్షన్ అఫ్ ది ఫ్లెష్, అధ్యాయం 17లో ఏమని రాసాడో గమనించండి:

> పాతాళ లోకంలో ఆత్మలు నేడు సహితం యాతనపడుటకును, దీవింపబడుటకును అనువైనవై యున్నవనేది . . . లాజరు విషయాన్ని బట్టి రుజువవుతుంది.

సంఘ పితరుడైన ఇగ్నేషియస్, క్రీ.శ. 107లో రచించిన ట్రాలియనులకు వ్రాసిన పత్రికలో ఇలా చెప్పుతున్నాడు:

> భూమి క్రింద నున్నవారు అనగా, ప్రభువుతో కూడా తిరిగి లేచినవారని నా భావము. ఏలయనగా, వారి సమాధులు తెరవబడెను గనుక, “నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెనని” లేఖనము చెప్పుతుంది. నిజముగా, ఆయన పాతాళ లోకంలోనికి ఒక్కడే దిగివెళ్లెను, కాని ఆయన గొప్ప సమూహంతో కూడా తిరిగి లేచాడు; లోకము పుట్టినది మొదలుకొని వేరుచేయుచుండిన సాధనాన్ని రెండుగా చీల్చాడు.

కాబట్టి, యేసు అదృశ్య లోకములోనికి దిగెనని విశ్వాస ప్రమాణము చెప్పుతున్నప్పుడు, ఇహలోకాన్ని విడిచి వెళ్లిన ఆత్మలుండిన చోటికి ఆయన యొక్క మానవ ఆత్మ దిగి వెళ్లిందనేది దాని భావమైయుండుటకు ఎక్కువ అవకాశములు కలవు. నిర్దిష్టంగా, నీతిమంతుల ఆత్మల కొరకు కేటాయింపబడిన ప్రాంతమునకు ఆయన దిగి వెళ్లాడు, దుర్మార్గులు యాతనపడుచుండు ప్రాంతమునకు కాదు. పాతాళ లోకంలోని ఈ భాగంలో యేసు ఉండుట ఆయన చేపట్టిన కార్యములో అగత్యమైన భాగమైయుండినది ఎందుకనగా అది ఆయన ఆత్మను న్యాయస్థానములకు సంబంధించిన నిజమైన మానవ మరణ శిక్షకు గురి చేసింది.

పతనమైన లోకంలో నిజముగా మానవుడైయుండుట అనగా ఏమిటో యేసు శ్రమానుభవము మనకు నేర్పిస్తుంది. పాపమును వ్యతిరేకిస్తూ దానికి పరిష్కార చికిత్స చేయుచుండినవాడుగా పరిపూర్ణుడైన మన ప్రభువు సహితం శ్రమనొందాల్సి యుండినట్లయితే, అపరిపూర్ణులమైన మనము ఖచ్చితంగా శ్రమనొందుదుము. వాస్తవానికి, 2 తిమోతి 3:12లో పౌలు వ్రాస్తున్నట్లు, దైవికమైన జీవితమును అన్వేషించు ప్రతివారు శ్రమపొందవలసినదే. కాని మనము శ్రమనొందినప్పుడు, క్రీస్తు కూడా శ్రమనొందునని కూడా లేఖనము మనకు బోధిస్తుంది. అనగా, మనము అనుభవించు బాధ పట్ల ఆయన సహానుభూతిగలవాడై, మనలను ఆదరించాలని ఆతురపడుచున్నాడని అర్థం. కొలస్సీ 1:24లో పౌలు బోధిస్తున్నట్టుగా, ఎట్టకేలకు క్రీస్తు శ్రమ మన ద్వారా సంపూర్ణమవుతుంది. అది జరిగినప్పుడు, ఆయన మహిమలో తిరిగివచ్చును అప్పుడు మనము మన నిత్య

స్వాస్థ్యమును పొందుదుము. మనమనుభవించు శ్రమ వెనుక ఒక సదుద్దేశం లేకపోలేదు; శ్రమ, సకల సృష్టి యొక్క సంపూర్ణ పునరుద్ధరణ సంభావ్యమగునట్లు దేవుడు వాడుచున్న ఒక సాధనమైయున్నది.

యేసు అవమానపరచబడిన కార్యమును గూర్చి తెలిసికొన్న మనము, ఇప్పుడు దైవికమైన ఆయన మహిమ మరొక పర్యాయం బయలుపరచబడినప్పుడు ఆయన చేపట్టిన హెచ్చింపు కార్యమును చూద్దాము.

## హెచ్చింపు

క్రీస్తు హెచ్చింపబడుటను గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, అది ఆయన మహిమపై కప్పబడియుండిన ముసుగు తొలగింపబడుట కంటె అత్యధికమైనదై యుండినదని జ్ఞాపకముంచుకొనడం ముఖ్యం. ఆయన అవమానపరచబడుటను బట్టి, ఆదియందు ఆయన కలిగియుండిన దాని కంటె మరి గొప్ప మహిమను కుమారుడు ఆర్జించాడు. ఆయన చేపట్టిన కార్యములను తండ్రి ఆశీర్వదించాడు, ఆయన బలియాగము వారు ఆయన సొంత స్వాస్థ్యమైయుండు ప్రజల కోసం మూల్యం చెల్లించింది, అంతేగాక ఆయన దేవుని రాజ్యములో సింహాసనాసీనుడై యుండు హక్కును కొని తెచ్చింది. ఈ కార్యముల ద్వారా, ఆయన అవమానపరచబడిన దానికి పర్యవసానంగా, కుమారుని యోగ్యత, ప్రశస్తత మరియు మహిమ వాస్తవంగా అధికమయ్యాయి.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము క్రీస్తు హెచ్చింపబడుట గూర్చి ఈ మాటలలో సెలవిస్తుంది:

> మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచెను.
> పరలోకమునకెక్కిసర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున
> కూర్చుండియున్నాడు,
> సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.

క్రీస్తు యొక్క దైవిక స్వభావం ఎల్లప్పుడు మార్పులేనిదిగా హెచ్చింపబడింది. ఈ స్వభావం మరణానికి గురి కాలేదు, లేదా పరలోకమందలి తన సింహాసనం నుంచి తొలగింపబడలేదు. కాబట్టి, దేవుని కుమారుడు హెచ్చింపబడుట ఆయన మానవ స్వభావానికి పరిమితమైయుండినది. ఇంకను, క్రీస్తు మానవ స్వభావాన్నిబట్టి అనుభవించిన ఇతర అనుభవముల వలెనే, దైవికమైన ఆయన మూర్తిమంతము సంబంధిత హెచ్చింపును సంపూర్ణంగా అనుభవించింది.

క్రీస్తు హెచ్చింపబడుటను గూర్చిన మన చర్చ నాలుగు భాగాలలో ఉంటుంది. మొదటిదిగా, మనము క్రీస్తు యొక్క మృతుల పునరుత్థానమును చర్చిస్తాము. రెండవదిగా, ఆయన పరలోకమునకెక్కుటను గూర్చి చూస్తాము. మూడవదిగా, ఆయన తండ్రి కుడి పార్శ్యమున సింహాసనాసీనుడై యుండుటలో గల అర్థాన్ని మనము అన్వేషిస్తాము. మరియు నాలుగవదిగా, భవిష్యత్తులో ఆయన తీర్చే తీర్పును మనము పేర్కొంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన సిలువవేయబడిన మూడు దినముల తరువాత జరిగిన క్రీస్తు యొక్క మృతుల పునరుత్థానముతో మొదలుపెట్టుదాము, రండి.

## పునరుత్థానము

దీనిని అనేక మంది క్రైస్తవులు అర్థం చేసుకోరు, కాని మన రక్షణ నిమిత్తము ఆయన మరణము ఎంత ముఖ్యమైనదై యుండిందో, క్రీస్తు పునరుత్థానము కూడా అంతే ముఖ్యమైయుండినది. అందుచేతనే 1 పేతురు 3:21, యేసు క్రీస్తు పునరుత్థానము వలన రక్షింపబడుటను గూర్చి చెబుతుంది. ప్రియులారా గమనించండి, మన రక్షణ, క్రీస్తు మన పక్షంగా మూల్యం చెల్లించడం ద్వారా కొనితెచ్చి, ఆ మీదట మనకు దానిని ఒక వరముగా ఇచ్చిన ఏదో సామాన్యమైన సంగతి కాదు, అయినప్పటికిని దీనిని మనము తరచుగా ఇలాగే వర్ణిస్తుంటాము. అది విశేషంగా, మనము ఆయనతో ఏకమగుట ద్వారా యేసు మనకనుగ్రహించిన ఒక వరమైయున్నది – మనము క్రొత్త నిబంధన పత్రికలలో ఎక్కువగా వినుచుండు "క్రీస్తు నందు" ఉండుట అనే అభిప్రాయం, ఇదే.

ఆయన మరణము ద్వారా మనము క్షమింపబడితిమి ఎందుకనగా, మనము ఆయనతో ఏకమగుట ద్వారా, మనము ఆయనతో కూడా సిలువపై మరణించాము. మనము నిత్య జీవమును సంపాదించుకున్నాము ఎందుకనగా, ఆయన పునరుత్థానము ద్వారా మనము నూతన జీవముతో లేపబడితిమి. దీనిని గూర్చి లేఖనము రోమా 6:3-11, రోమా 8:10, 11, 2 కొరింథీ 5:14, 2 కొరింథీ 5:14, కొలస్సీ 2:11-3:3, మరియు అనేక ఇతర చోట్ల తెలియజెప్పుతుంది. ఒక ఉదాహరణగా, రోమా 6:4-5లో పౌలు ఏమని వ్రాస్తున్నాడో చూద్దాము:

> కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము (రోమా 6:4-5).

క్లుప్తంగా, క్రీస్తు మృతులలో నుంచి లేవడం ద్వారా చేసిన కార్యము, మనము విశ్వసించినప్పుడు మనము కూడా ఆత్మసంబంధమైన నూతన జీవముగలవారమై యుందుమనియు, భవిష్యత్తులో మనము కూడా ఆయన వలెనే, మన సొంత పునరుత్థానమైన మరియు మహిమపరచబడిన శరీరములు పొందుదుమనియు నిశ్చయపరచింది. ఇట్టి అవగాహన ప్రకారం, ఆయన హెచ్చింపు మన హెచ్చింపు కూడా, మరియు అది మనకు గౌరవమును, మహిమను మరియు ఆదరమును కలుగజేస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరణించడం ద్వారా యేసు పాపము యొక్క శక్తికిపైగా ఉంచబడినాడు. చచ్చిపోయినవానిని నీవు శోధించజాలవు. ఆయన వాటి దెయ్యపు శక్తులకు ఆవల ఉంచబడినాడు. కాని పాపము యేసును మరణమునకు, వాని అత్యంత శక్తిమంతమైన మిత్రమండలికి, అప్పగించింది. కాబట్టి యేసు మరణము పాలగునట్లు వాడు అనుమతిస్తున్నాడు, మరణము పాలగుట ద్వారా, యేసు మరణమును జయిస్తున్నాడు. ఆయన జనుల నిమిత్తము దానిలో గల అంతర్భావములు ఆశ్చర్యజనకములై యున్నవి. కాబట్టి, ప్రకటన 1:18లో, పునరుత్థానుడై మహిమాన్వితుడైన యేసు క్రీస్తు ఇలా సెలవిస్తున్నాడు, ". . . నేను జీవించువాడను, మృతుడనైతిని, గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను, మరియు మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి." ఈ తాళపుచెవులను ఆయన తనను తాను స్వతంత్రుని జేసుకొనుటకు ఉపయోగించాడు, కాని ఆయన వాటిని యింకను తన యొద్దనే ఉంచుకొని యున్నాడు ఎందుకనగా, ఒకానొక దినాన ఆయన వాటిని మరొక పర్యాయం తన ప్రజలను మరణపు బంధకాలలో నుంచి స్వేచ్ఛాపరులను జేయుటకై ఉపయోగిస్తాడు.

— డా. నాక్స్ చేంబ్లిస్

సిలువ మరియు యేసు పునరుత్థానము మనము పాపక్షమాపణ పొందగల, మన పాపములకు ప్రాయశ్చిత్తము లభించగల సాధనమైయుండుట మాత్రమే కాదు, కాని అది ముఖ్యమైయున్నట్టుగా, బహుశా యింకా ఎక్కువ ముఖ్యంగా, పునరుత్థానము ఒక నూతన జీవమును మరియు లోకము యొక్క అంతిమ యుగమును మొదలుపెట్టుచున్నది. లేఖనము దానిని పిలుస్తున్నట్టుగా, నూతన సృష్టి, ఆ సమాధి యొద్ద, ఆరంభమవుతుంది. అది నూతన అధికేంద్రం, కేంద్ర బిందువు, చరిత్రకే నూతన ఆధార కీలకమైయున్నది. యేసు క్రీస్తు పునరుత్థానుడైనందు వలన మనమందరము ఇప్పుడు అంత్య దినములలో జీవిస్తున్నాము. అంతము యొక్క ఈ ఆరంభానికి ఆయన ప్రారంభోత్సవం చేసాడు, ఆరంభం దాని పరమావధిని క్రీస్తు యొక్క రెండవ రాకడలో కనుగొంటుందనేది క్రైస్తవులకు మిగిలియున్న నిరీక్షణయైయున్నది. ఈ రెండవ రాకడ, లేఖనముల ప్రకారం, అదే ఒక నూతన సృష్టి.

— డా. జోనతాన్ పెన్నింగ్టన్

పునరుత్థాన కార్యముతోపాటు, యేసు హెచ్చింపబడుటలో ఆయన ఇహలోకములో నుంచి పరలోకమునకు ఆరోహణమగుట కూడా కలిసియున్నది.

## ఆరోహణము

ఆరోహణము, యేసు శరీరముతో పరలోకములోనికి కొనిపోబడిన సంఘటనయైయుండినది. ఆయన పునరుత్థానుడైన నలుబది దినముల తరువాత, యేసు మేఘారూఢుడై పరలోకమునకు ఆరోహణమయ్యాడు. లూకా ఈ విషయాన్ని, లూకా 24:50, 51లోను, మరియు అపొ. 1:6-11లోను వర్ణించాడు.

ఆయన భూలోకములో ఉండగా చేయలేని అనేక విషయములను యేసు ఆరోహణకార్యము నెరవేర్చింది. ఉదాహరణకు,యోహాను 14:2-3లో, పరలోకములో వారి కొరకు స్థలమును సిద్ధపరచుటకు ఆయన ఆరోహణమవుతున్నానని యేసు అపొస్తలులకు చెప్పాడు. మరియు యోహాను 16:7లో, ఆయన మొదట పరలోకమునకు ఆరోహణుడై వెళ్తే తప్ప, సంఘం తన పరిచర్యను కొనసాగించుటకై ఆయన పరిశుద్ధాత్మను పంపలేడని చెప్పాడు.

దీనిని మించి, సిలువ మీద ఆరంభమైన ప్రాయశ్చిత్త కార్యమును పూర్తిచేయునట్లు యేసు వాస్తవంగా పరలోకమునకు ఆరోహణుడై వెళ్లాల్సి యుండినది. ఈ విషయమును గూర్చి హెబ్రీ పత్రిక రచయిత తన పత్రికలోని 8 మరియు 9 అధ్యాయాలలో తర్కించాడు. సారాంశంగా, ఇహలోక ఆలయము పరలోకములోని ఆలయము యొక్క నకలైయున్నదని ఆయన చెప్పాడు. క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తమును ఆయన, ప్రాయశ్చిత్తార్థ దినాన ఇహలోక ప్రధాన యాజకులు చేసిన కార్యముతో పోల్చాడు, ఆ సమయంలో వారు బల్యర్పణ యొక్క రక్తమును ఆలయములోని అతి పరిశుద్ధ స్థలములోనికి తీసికొని వెళ్లి, బలిపీఠముపై దానిని ప్రోక్షిస్తారు, తద్వారా ప్రజలు చేసిన పాపములకు క్షమాపణ ఆర్జిస్తారు. అదే విధంగా, యేసు పరలోకములోని నిజమైన ఆలయములోని అతి పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించాడు, బలిపీఠముపై తన సొంత రక్తమును ప్రోక్షించాడు. యేసు సిలువ మీద ఆరంభించిన బలియాగ ఉత్సవమును ఇది పూర్తి చేసింది.

యేసు పరలోకంలో చేసిన ప్రాయశ్చిత్త కార్యమును హెబ్రీ 9:11-12 ఎలా వర్ణిస్తుందో ఒకసారి చూద్దాము:

> అయితే క్రీస్తు రాబోవుచున్న మేలుల విషయమై ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైనదియునైన గుడారము ద్వారా, మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను (హెబ్రీ 9:11-12).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అంతమాత్రమేగాక, పరలోకంలో ఉంటున్న మన ప్రధాన యాజకుడుగా, క్రీస్తు మన కోసం విజ్ఞాపనములు చేయుచునేయున్నాడు, మన పక్షాన ఆయన చేసిన ప్రాయశ్చిత్తము, మనము పాపము చేసినప్పుడు మనకు ప్రయోజనకరమైనదై యుండాలని ఎడతెరిపిలేకుండా విన్నవించుకుంటున్నాడు. క్రీస్తు పరలోక ఆలయంలో నిరంతరం కొనసాగిస్తున్న కార్యమును దేవశాస్త్ర పండితులు సర్వసాధారణంగా, న్యాయనిర్ణయం కోసం ఏర్పడిన సమావేశంగా సూచిస్తారు. మన రక్షణను సుస్థిరంగా భద్రపరచునది, ఈ సమావేశమే. పైన పేర్కొనబడిన సమావేశమును హెబ్రీ 7:24-25 ఈ క్రింది విధంగా వర్ణిస్తుంది:

> ఈయన నిరంతరము ఉన్నవాడు గనుక మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను. ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు (హెబ్రీ 7:24-25).

మనమిక్కడ గమనిస్తున్నట్టుగా, యేసు పరలోకమునకు ఆరోహణమగుట ఆయన విమోచన కార్యములో ఒక కీలకమైన కోణమైయుండినది. అది లేకుండా, మనము రక్షింపబడలేము.

క్రీస్తు పునరుత్థానము మరియు ఆయన ఆరోహణుడగుటను గూర్చి చెప్పుకొనిన మీదట, ఆయన పరలోకమందు దేవుని కుడి పార్శ్యమున సింహాసనాసీనుడగుటను గూర్చి చెప్పుకుందాము.

## సింహాసనాసీనుడగుట

యేసు, తండ్రియైన దేవుని కుడి పార్శ్యమున సింహాసనాసీనుడైయున్న విషయం క్రొత్త నిబంధన అనేక చోట్ల పేర్కొంటుంది. యేసు మన గొప్ప మానవ రాజైయున్నాడు, మరియు ఆయనకు పరలోకమందు తండ్రి యొక్క గొప్ప సింహాసనమునకు కుడి పార్శ్యమున ఒక సింహాసనమున్నదనేది ఇందులోగల ప్రాథమిక ఆలోచనయైయున్నది. ఈ దృశ్య వివరణలో, తండ్రి గొప్ప ఉన్నతమైన రాజై లేక సర్వాధిపతియైయున్నాడు, కుమారుడు అల్పతరమైన రాజై లేక సర్వాధిపతిని సేవించు సామంతరాజైయున్నాడు. ఇది ప్రాచీన ప్రపంచములోని రాజ్యముల మాదిరిని అనుసరిస్తుంది. ఈ మాదిరి ప్రకారం అల్పతరమైన రాజులు ఒక గొప్ప సామ్రాజ్యములోని ఆ యా భాగాలను యేలుచుందురు, కప్పము చెల్లించుచుందురు మరియు చక్రవర్తికి వారి సేవలనందించుచుందురు.

> సాధారణంగా క్రీస్తు రాచరికమును గూర్చి మనము ఆలోచించునప్పుడు, అది ఏదో హెచ్చింపైన, అక్కడెక్కడో ఉన్నతమైన స్థలంలో ఉన్నదానిగా ఆలోచిస్తుంటాము, మరియు ఇప్పుడు యేసు తండ్రియైన దేవుని కుడి చేతి వైపున కూర్చుండియున్నాడు గనుక, ఆయన రాజైయున్నాడు. కాని యేసు తన మానవ స్వభావమునకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధించిన తన రాచరికంలో హెచ్చింపబడ్డాడనే విషయం మనము జ్ఞాపకముంచుకోవాలి. అనగా, దైవికమైన తన స్వభావంతో యేసు ఎల్లప్పుడు రాజైయుండెనని చెప్పడమవుతుంది. సార్వభౌముడైన రాజుగా ఆయన ఎల్లప్పుడు సమస్తముపై ఏలుబడి చేయుచుండెను, కాని యేసునకు పరలోకమందును భూమి మీదను తన మానవ స్వభావంతో అధికారం ఇవ్వబడింది. మరియు యేసు దావీదు కుమారుడైయున్నాడు, కాబట్టి ఇశ్రాయేలు జనాంగమునకు మరియు దేవుని ప్రజలకు ప్రతినిధియైయున్నాడు. మరియు దావీదు కుమారుడు, దావీదు వలెనే, ఒక సామంత రాజై యుండెను; ఆయన కంటె గొప్పవాడైన రాజునకు, తండ్రియైన దేవునికి పరలోకమందు దాసుడైయుండెను.

— డా. రిచర్డ్ ప్రాట్, జూ.

యేసును రాజుగా ఆయన వహించు పాత్రను పేర్కొనే వాక్యభాగాలలో, తన ప్రజల కోసం విజ్ఞాపనము చేయుచుండు యాజకునిగా కూడా ఆయన పేర్కొనబడియున్నాడు. ఇది ప్రాచీన ప్రపంచములోని మాదిరిని అనుసరిస్తుంది, ఈ మాదిరి ప్రకారం రాజులు సామాన్యంగా యాజకులుగా కూడా సేవలనందించారు. ఉదాహరణకు, ఆదికాండము 14వ అధ్యాయం ప్రకారం, మెల్కీసెదెకు ఒక యాజకుడు మరియు రాజునైయుండెను.

ఆయన తన తండ్రి కుడి చేతి వైపున కూర్చుండియున్నాడని లేఖనము యేసు స్థానమును గూర్చి చెప్పునప్పుడు, అది కొన్ని పర్యాయాలు మన మెస్సీయాయైన రాజుగా ఆయన వహించిన పాత్రను నొక్కివక్కాణిస్తుంది, ఈ వివరమును మనము అపొ 2:30-36, ఎఫెసీ 1:17-23, హెబ్రీ 1:3-9 మరియు 1 పేతురు 3:21-22లో చూడనగును.

అయినప్పటికిని, ఇతర సమయాలలో, మన కోసం విజ్ఞాపన చేయుచున్న మన ప్రధాన యాజకునిగా యేసు పాత్రను బైబిలు ప్రముఖంగా ప్రకటిస్తుంది. ఈ ఉద్ఘాటనను మనము రోమా 8:34 మరియు హెబ్రీ 8:1లో గమనించగలము.

అయినను, పై రెండు సందర్భములలోను, అర్థము ఒక్కటే: యేసు, తండ్రి పక్షముగా పరిపాలిస్తున్న సమస్త సృష్టిపై అధికారము మరియు బలముగలవాడై యున్నాడు. ఇట్టి స్థానముతో, ఆయన తన ప్రజలకు రక్షణ కలుగజేస్తున్నాడు, మరియు తండ్రి తన ప్రజల పట్ల తన అనుగ్రహపూర్వకంగా ప్రవర్తించుటను నిశ్చయపరుస్తున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు మృతులలో నుంచి పునరుత్థానుడైన తరువాత, పరలోకమునకు ఆరోహణుడై వెళ్లి, తండ్రి కుడి చేతి వైపున సింహాసనాసీనుడైయున్నాడని పేర్కొనిన మీదట, అపొస్తలుల విశ్వాస ప్రమాణము, క్రీస్తు అంత్య దినాన తీర్పు తీర్పును పేర్కొనుచున్నది.

## తీర్పు

తీర్పు తీర్చుటకు ఆయన తిరిగి వచ్చునని అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెప్పునప్పుడు, ఆయన "అచ్చట నుండి" వచ్చునని, అనగా ఆయన తండ్రి కుడి చేతి వైపున కూర్చుండియున్న సింహాసనము మీది నుంచి దిగి వచ్చునని అది ప్రకటిస్తుంది. యేసు సమస్త సృష్టిపై మానవ రాజైయున్నాడు, మరియు ఆయన తన నియమములను ఉల్లంఘించినవారికి, మరియు ఆయన రాచరికమును, రాజ్యమును లెక్కచేయనివారికి విరోధంగా రాజత్వ తీర్పును తీర్చుననేది సంబంధిత ఆలోచనయైయున్నది. ఈ వివరాలను లూకా 22:29-30, అపొ. 17:31, మరియు 2 థెస్స 1:5 మరియు 2 తిమోతి 4:1 గమనించగలము.

అంత్య తీర్పు సజీవులకును, మృతులకును తీర్చబడును, అనగా, యేసు తిరిగి వచ్చినప్పుడు సజీవులైయుండు వారందరితో సహా, ఎప్పుడైనా జీవించియుండిన వారందరికి తీర్చబడునని అర్థం. తీర్పు తీర్చబడునప్పుడు, దేవుని గుణశీలము ఆధారంగా, ప్రతి ఒక్కరి ప్రతి మాట, ప్రతి ఆలోచన మరియు ప్రతి చర్య పరిగణింపబడుతుంది. ప్రతి మానవుడు పాపము విషయంలో అపరాధియైయున్న విషయం కనుగొనబడుతుంది గనుక మరణ దండన విధింపబడుననేది భయభీతిని కలిగించు సత్యమైయున్నది.

శుభవార్త ఏమనగా, విశ్వాసము ద్వారా క్రీస్తునందు ఏకమైయున్నవారు అదివరకే క్రీస్తు మరణం ద్వారా తీర్పు తీర్చబడియున్నారు, మరియు క్రీస్తు పునరుత్థానము ద్వారా వారిపై అదివరకే న్యాయస్థాపనము చేయబడింది. కాబట్టి, తీర్పు సమయంలో, వారు నిత్య ఆశీర్వాదమును మరియు నిత్య స్వాస్థ్యమును పొందుదురు.

కాని దుర్వార్త ఏమనగా, క్రీస్తునందుండనివారు దేవుని ఉగ్రత యొక్క తీవ్రమైన తాకిడిని వారి సొంత ఘటములలో భరించాల్సి ఉంటుంది. వారు నిత్యత్వములో నరకములోనికి పడద్రోయబడుదురు.

> నేటి మన రోజులలో అంత్య తీర్పు గూర్చిన సిద్ధాంతము ఆశింపబడినంత ఎక్కువ ప్రబలంగా ప్రచలితము కాలేదు. అయినను, విషయాలు గొప్పగా మారలేదని, నేను భావించుకుంటాను, ఏలయనగా తీర్పనేది మానవులకు ఎప్పుడైనాగాని ఒక ఆకర్షణీయమైన అంశమై యుండిందని నేననుకొనడం లేదు. తీర్పును గూర్చి ప్రచురము చేయుట – క్రీస్తునందు విశ్వాసముంచనివారికి నిత్య నరకమున్నదని అంతటా ప్రకటించుట – నిరపేక్షంగా అత్యావశ్యకమైయున్నదని నేను తర్కిస్తాను.
>
> — డా. టామ్ స్క్రెయినర్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నరకమును గూర్చిన విషయం సత్యం గనుక, మనము నరకమును గూర్చి మాటలాడుకొనడానికి అధిక కారణమైయున్నది. మరియు మనము ఈ సత్యమునుంచి తప్పించుకోడానికి సాహసించజాలము. చాలా వరకు సగం సత్యమున్నది మరియు కొన్ని పర్యాయాలు 90% సత్యముంటున్నది, కాని నీవు సువార్తను చక్కగా ప్రకటించదలచినట్లయితే, ఈ సత్యముతోపాటు నీవు సువార్తను ప్రకటించాలి, అంత్య తీర్పును గూర్చి అందరికి చెప్పాలి. కాబట్టి మనము నరకమును గూర్చి చెప్పుకుంటున్నాము, చెప్పుకోవలసిన అవసరం కూడా ఉన్నది. న్యాయాధిపతి ఎవరో, నరకం మనకు గుర్తు చేయడం, దానిని గూర్చి మనము గుర్తించే ఒక విషయమైయున్నది. ఆ న్యాయాధిపతి మనము కాదు, ఆయనే. ఇది మనకు మన వ్యక్తిగత బాధ్యతను జ్ఞాపకం చేస్తుంది. మన అత్యవసర పరిస్థితిని గూర్చి మనకిది జ్ఞాపకం చేస్తుంది. మనకు నిత్యత్వమును గూర్చి జ్ఞాపకం చేస్తుంది. నరకమును గూర్చి మన మనస్సులలోకి వచ్చు అనేక విషయాలున్నాయి గనుక దానిని గూర్చి చెప్పకుండా మనము సువార్తను ప్రకటించడమనేది చాలా కష్టం. గనుక మనము నరకమును గూర్చి చెప్పుకుంటాము. కాని ఒక విషయం జ్ఞాపకముంచుకొనండి, నరకమును గూర్చిన విషయం నిత్యసత్యం గనుక, మనము ఈ సత్యం నుంచి తప్పించుకోవాలని కోరడం లేదు, గనుక మనము అన్ని విషయాల కంటె ఎక్కువగా దానిని గూర్చి ముచ్చటించుకుంటాము.

— డా. మ్యాట్ ఫ్రీడెమాన్

## ముగింపు

ఈ పాఠంలో, మనము మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో గల విశ్వాస విషయిక సూత్రములను అన్వేషించాము. దైవికమైన ఆయన స్వభావం మరియు త్రిత్వములోని ఇతర సభ్యులతో ఆయన కలిగియున్న సంబంధంతోపాటు, ఆయన సంపూర్ణ దేవత్వమును మనము తెలిసికొన్నాము. ఆయన యొక్క దైవికమైన మరియు మానవత్వ స్వభావముల మధ్య గల సంబంధముతోపాటు, ఆయన సంపూర్ణ మానవత్వమును కూడా మనము అన్వేషించాము. ఆయన అవమానపరచబడుట మొదలుకొని, అంతిమంగా ఆయన హెచ్చింపబడిన నాటి వరకు ఆయన చేపట్టిన కార్యమును మనము క్రోడీకరించాము.

క్రైస్తవులమని చెప్పుకొను మనకు, మరియు క్రైస్తవ్యమును అర్థం చేసుకోవాలని ఆశించు వారందరికి, క్రీస్తు యొక్క మూర్తిమంతము మరియు ఆయన కార్యముపై గట్టి పట్టు కలిగియుండుట కీలకమైయున్నది. మన మార్గమునకు క్రీస్తే అత్యంత ఆకర్షణీయమైన విషయమైయున్నాడు – నమ్మకములకు సంబంధించిన ఇతర విధానములన్నిటికి మనలను భిన్నమైనవారుగా చూపించు మూర్తిమంతమైయున్నాడు. ఈ విశాల విశ్వమంతటిని ఏలువాడు ఆయనే, చరిత్ర చుట్టూర తిరుగుచున్నదానంతటికి ఆధారం ఆయనే. ఆయన మన దేవుడు, మన ప్రధాన యాజకుడు, మన రాజు. రక్షణ ఆయనను ఎరుగుట, ప్రేమించుట, మరియు ఆయనతో ఏకమై జీవమును కనుగొనుట కంటె తక్కువైనదేమి కాదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.